# TS 10th Class (SSC)

# తెలుగు భాషాంశాలు

## Complete Grammar Preparation




N Satyanarayana Reddy

Telangana SSC Syllabus

## విషయ సూచిక

పదజాలం:

1. భాషా భాగములు........................................03
2. సొంత వాక్యాలు ........................................04
3. అర్థాలు ........................................13
4. పర్యాయ పదాలు ........................................14
5. నానార్థాలు........................................15
6. ప్రకృతి-వికృతులు & వ్యుత్పత్యర్థాలు........................................16

వ్యాకరణం:

7. సంధులు........................................17
8. సమాసాలు........................................20
9. అలంకారాలు........................................24
10. సామాన్య , సంశ్లిష్ట , సంయుక్త వాక్యాలు........................................27
11. కర్తరి – కర్మాణి వాక్యాలు........................................29
12. ప్రత్యక్ష– పరోక్ష కథనాలు ........................................31
13. ఛందస్సు ........................................33

## భాషా భాగములు

❖ భాషకు ప్రాణం భావ ప్రసరణ . ఈ భావ ప్రసరణ ఒకరి నుండి మరొకరికి చేరాలి . ఇలా చేరడానికి కొన్ని పదాలు వాక్యాలు అవసరం. ఇలా వాక్యం లోని ఉపయోగాన్ని బట్టి భాషను ఐదు ప్రధాన భాగాలుగా విభజించారు.

అవి :— 1. నామవాచకం 2. సర్వనామం 3. విశేషణం 4. క్రియ 5. అవ్యయము

**1. నామవాచకం :** నామము అనగా పేరు. ఒక వ్యక్తిని గాని, వస్తువుని గాని ,గుణమును గాని, జాతిని గాని తెలుపును.

ఉదా :- ధర్మరాజు , హైదరాబాద్ , బంతిపువ్వు , ఆవు మొ|| నవి .

**2. సర్వనామము :** నామ వాచకాలకు బదులుగా వాడే వాటిని " సర్వనామాలు " అంటారు. "సర్వ" అనగా సమస్తము.

ఉదా :- అది, ఇది, అతడు , ఆమె ,అన్ని ,కొన్ని మొ|| నవి.

**3. విశేషణం :** నామవాచకము మరియు సర్వనామముల యొక్క గుణమును తెలియజేయునది .

ఉదా :- మంచి , చెడు , లావు , పొట్టి , పొడుగు , ఎత్తు మొ|| నవి.

**4. క్రియ :** పనులను, స్థితి గతులను తెలియజేయునది .

ఉదా :- రాస్తున్నాడు , వెళ్తున్నాడు , పాడుతున్నాడు మొ|| నవి.

**సమాపక క్రియ:** ఒక వాక్యాన్ని పూర్తి చేసేది సమాపక క్రియ, అంటే పూర్తి అర్థాన్ని ఇచ్చేది. ఇవి ఐదు విధాలు:

1) భూత కాల క్రియ - తిన్నాడు
2) వర్తమాన కాల క్రియ - తింటున్నాడు
3) భవిష్యత్ కాల క్రియ - తినగలడు
4) వ్యతిరేకార్థ క్రియ - తినడు
5) తద్ధర్మార్థక క్రియ - తింటాడు

**అసమాపక క్రియ:** ఒక వాక్యాన్ని పూర్తి చేయనిది అసమాపక క్రియ, అంటే పూర్తి అర్థాన్ని ఇవ్వనిది.

ఉదా: తిని, తినక, విని, వినక, కని, కనక, , చూచి, చూడక,

**5. అవ్యయము :** లింగ, వచన, విభక్తుల ప్రసక్తిగాని, వచన ఆకాంక్ష లేని వాటిని అవ్యయములు అంటారు .

ఉదా :- అక్కడ, ఇక్కడ, ఆహా , భళా మొ|| నవి.

## సొంత వాక్యాలు

➔ **ఈ కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

1. రొమ్ముున ఎముకలు లెక్కబెట్టు: [మిక్కిలి పరిశీలించి చూడడం]
   రాజకీయ నాయకులు ఎదుటి పక్షం వారిని గురించి రొమ్మున ఎముకలు లెక్కబెట్టు నట్లు మాట్లాడుతారు.
2. కళకళలాడు: [ అందంగా, ఉల్లాసంగా, జీవకళతో, ప్రకాశవంతంగా లేదా సందడిగా ఉండటం ]
   పెళ్లి పందిరి విద్యుత్ కాంతులతో కళకళలాడుతుంది.
3. మాయ మాటలు: [స్వార్థ ప్రయోజనాల కోసం చెప్పే అబద్ధపు, తియ్యని మాటలు]
   గ్రామాల్లో ప్రజలు దుర్మార్గుల మాయమాటలు నమ్మి మోసపోతున్నారు.
4. పంగనామం పెట్టు: [ఒకరిని తెలివిగా నమ్మించి మోసం చేయడం]
   ఈ రోజుల్లో శిష్యులు గురువులకే పంగనామాలు పెడుతున్నారు.
5. ఏకలవ్య శిష్యుడు: [గురువు ప్రత్యక్షంగా విద్య నేర్పకపోయినా, వారిని ఆదర్శంగా తీసుకుని స్వయంకృషితో అసాధారణ నైపుణ్యం సాధించడం]
   సామాల సదాశివగారు కప్పగంతుల వారి ఏకలవ్య శిష్యుడుగా పేరు పొందారు.
6. చిత్తశుద్ధి: [చేసే పనిలో ఏకాగ్రతను కలిగి ఉండటం]
   రాజకీయ నాయకులు చిత్తశుద్ధి తో దేశాభివృద్ధికి పాటు పడాలి.
7. మార్గ దర్శకుడు: [ఒక లక్ష్యాన్ని సాధించడానికి కావలసిన ప్రణాళికను రూపొందించే వాడు]
   రాము తను సాధించిన విజయాల వెనుక ఉన్నది తనకు మార్గ దర్శకుడు అయిన లెక్కల మాష్టారు అని చెప్పాడు.
8. రూపురేఖలు: [విషయానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను, పద్ధతిని వివరిస్తుంది]
   తెలంగాణ వచ్చాక , అన్ని గ్రామాల రూపురేఖలు మారాయి.
9. అనుమాన బీజాలు: [అనుమానం కలుగడం]
   రాజకీయ నాయకుల పరస్పర విమర్శలతో ప్రజల్లో అనుమాన బీజాలు మొలకెత్తాయి.
10. నడుం బిగించు:[ ఒక పనిని చేయడానికి మానసికంగా, శారీరకంగా సిద్ధమవ్వడం లేదా పట్టుదలతో పూనుకోవడం అని అర్థం]
    శ్రీధర్ గారు, కార్యసాధనకై నడుం బిగించారు.
11. చెరుగని ముద్ర : [ కాలం గడిచినా, ఎన్ని అడ్డంకులు ఎదురైనా చెరిగిపోని, శాశ్వతంగా నిలిచిపోయే ప్రభావం లేదా గుర్తు అని అర్థం]
    భారతీయులపై రామాయణం చెరుగని ముద్ర వేసింది.
12. గుండె పగులు: [తీవ్రమైన దుఃఖం, వేదన లేదా ఆవేదనను తెలియజేసేది]
    ఈ రోజుల్లో పిల్లల ప్రవర్తన, మాట తీరు పెద్దలకు గుండె పగిలేలా ఉంటున్నాయి.
13. పలికిలేదనుట: [మాట ఇచ్చి వెనక్కి తగ్గకపోవడం, మాట నిలబెట్టుకోవడం]
    మా వంశచరిత్రలో పలికిలేదనడం ఎప్పుడూ లేదు.

**14.** కుఱచగుట: [పొట్టిగా అవ్వడం, కొద్దిగా తక్కువ కావడం]

దర్జీ కుట్టిన చొక్కా, మా పిల్లవాడికి కొద్దిగా కుఱచయ్యింది.

**15.** చేతులొగ్గు: [ఎవరి దగ్గరనైన యాచించడం, చేతులు చాచి అడగడం]

ఎవరి దగ్గరా చేతులొగ్గి యాచించను.

**16.** మానధనులు: [గౌరవం ఉన్నవారు]

మానధనులే నిజమైన కోటీశ్వరులు.

**17.** సత్యహీనుడు: [నిజాయితీ లేని వాడు]

సత్యహీనునిగా బ్రతకడం కంటే మరణము మేలు.

**18.** సిరి మూటకట్టుకొని పోవడం:[సంపదను వెంట తీసుకుపోవడం]

ఏ వ్యక్తికీ సిరి మూట కట్టుకొని పోవడం శక్యం కాదు.

**19.** అభ్యాగతుడు: [అతిథి]

పెద్దలు అభ్యాగతుడిని విష్ణుమూర్తితో సమానంగా చూస్తారు.

**20.** కాళ్ళు కడుగు:[కాళ్ళను కడగడం]

వివాహ వేడుకలో అత్తమామలు వరుడి పాదాలు కడుగి కన్యాదానం చేస్తారు.

**21.** దశదిశలు: [పది దిక్కులు]

మన ప్రధానమంత్రి మోడీ కీర్తి ప్రపంచంలోని దశదిశలా వ్యాపించింది.

**22.** పసందు: [ఇష్టమైన, రుచికరమైన]

నా మిత్రుని ఇంట్లో పండుగనాడు చేసిన మిఠాయిలు, మంచి పసందుగా ఉన్నాయి.

**23.** రమ్యం: [అందమైన, మనోహరమైన]

బెంగళూరు వద్ద గల బృందావనాల్లో పూలతోటలు బహు రమ్యంగా ఉంటాయి.

**24.** క్షేత్రం: [పుణ్యస్థలం, చోటు]

ఉత్తరాది పుణ్య క్షేత్రాలలో కాశీక్షేత్రం విశిష్టమైనది.

**25.** పట్టువడు:[అలవాటవు]

మా అమ్మాయి రజనికి, తెలుగు పద్యాలు చదవడం బాగా పట్టువడింది.

**26.** యాదికివచ్చు: [గుర్తుకు వచ్చు]

నేను మా ఊరులో బస్సు దిగగానే, చిన్ననాటి సంగతులు అన్నీ యాదికి వచ్చాయి.

**27.** స్మరించుకున్నారు:[గుర్తు చేసుకున్నారు]

గాంధీ జయంతి నాడు దేశప్రజలు, గాంధీజీ చేసిన దేశ సేవలను స్మరించుకున్నారు.

**28.** సన్నిధానం: [సమీపము]

దేవుని సన్నిధానంలో భక్తులు ఆనంద తాండవం చేస్తున్నారు.

**29.** ప్రసంగించు: [ఉపన్యాసం ఇచ్చు]

పోతనగారి మహాభాగవతంపై, మా గురువుగారు చక్కగా ప్రసంగించారు.

**30.** వాఙ్మయము:[సాహిత్యము]

సామల సదాశివగారు, సంస్కృతాంధ్ర వాఙ్మయాలను ఆపోశనం పట్టారు.

**31.** సయ్యాటలాడు: [పరిహాసాలాడు]

బాలల దినోత్సవం నాడు, పాఠశాలలో బాలబాలికలు ఒకరితో సయ్యాటలాడుకున్నారు.

**32.** కల్లోలం: [పెద్ద ఆందోళన]

తెలంగాణ పోరాటం, కేంద్రప్రభుత్వం గుండెల్లో పెద్ద కల్లోలంను కల్గించింది.

**33.** వెనుకాడరు: [జంకరు, వెనుకంజ వేయరు].

వీరులెప్పుడూ ప్రాణాలను అర్పించడానికి వెనుకాడరు.

**34.** దిక్కుతోచనప్పుడు: [దారి తెలియనప్పుడు, దారి తోచనప్పుడు]

పిల్లలు ఏమి చేయడానికీ దిక్కుతోచనప్పుడు పెద్దలు వైపు చూస్తారు.

**35.** మహారవము: [పెద్ద శబ్దం]

భీముడు కేక పెడితే ఆ మహారవమునకు శత్రువులు భయపడి పారిపోయారు.

**36.** భీతిలిపోవు: [భయపడటం]

తీవ్రవాదుల దుశ్చర్యలకు ప్రజలు భీతిలిపోయారు.

**37.** గండికొట్టు: [దారులు ఏర్పరిచి]

అవినీతిపరుల నల్లధనానికి మోదీ గండికొట్టాడు.

**38.** ప్రతిభావిశేషములు: [ప్రజ్ఞా విశేషాలు]

టి.వి.లలో మంచి ప్రతిభా విశేషములు గల పండితులు ఉపన్యాసాలు ఇస్తున్నారు.

**39.** గవిన్లు: [గుహలు]

సింహాలు గవిన్లలో నివసిస్తాయి.

**40.** కుటిలవాజితనం: [మోసం]

కుటిలవాజితనం తో ఇతరులను బాధ పెట్టడం మంచిది కాదు.

**41.** పొలిమేర: [సరిహద్దు]

రామాలయం మా ఊరి పొలిమేరలో ఉంది.

**42.** తుమ్మబంక అంటుకున్నట్లు: [తుమ్మ జిగురులా లేదా విడవకుండా]

తుమ్మబంక అంటుకున్నట్లుగా నా స్నేహితుడు నా వెంట తిరుగుతున్నాడు.

**43.** చెక్కుచెదరకుండ:[ ఎలాంటి మార్పు, నష్టం లేదా నాశనం జరగకుండా, యథాతథంగా లేదా పదిలంగా ఉండటం అని అర్థం]

నేటికీ చార్మినార్ చెక్కుచెదరకుండా ఉంది.

**44.** కొరివితోటి నెత్తిగోక్కొను: [కావాలని ఆపదను, ప్రమాదాన్ని లేదా కష్టాన్ని కొని తెచ్చుకోవడం]

పోలీసులతో గొడవ పడడం కొరివితో నెత్తి గోక్కున్నట్లే.

45. చెప్పు కింద తేళ్ళతీర్గ: [ఎదుటివారు చెప్పే చెడు మాటలను లేదా వదంతులను శ్రద్ధగా వినడం వల్ల కలిగే అనర్థాలు]

ఎవరి వద్దా చెప్పు కింద తేళ్ళతీర్గ ఉండరాదు.

46. జనిగెపట్టు: [మంకు పట్టు]

నా స్నేహితుడు తనతో ఆడమని జనిగే పట్టు పట్టాడు.

47. చెవువారిచ్చి: [శ్రద్ధగా]

ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు చెవువారిచ్చి వినాలి.

48. తిక్క సన్యాసి: [సమాజంలో ఇతరులకు పిచ్చిగా కనిపించినా, లోలోపల తెలివిగా వ్యవహరించే వారిని తరచుగా ఈ విధంగా పిలుస్తుంటారు]

మా తమ్ముడు వట్టి తిక్కసన్యాసి.

49. పచ్చపూస: [సత్యవంతుడు]

మా ఊరి సర్పంచి పచ్చపూస ఏమి కాదు.

50. నక్షత్రకుడు: [పట్టు విడవని వాడు]

సినిమా కు డబ్బులు ఇవ్వమని మా అమ్మ వెంట నక్షత్రకుడిగా తిరిగాను.

51. పద్మవ్యూహం: [తప్పించుకొని బయటకు రాలేని స్థితి]

నూతనంగా ఏర్పడిన రాష్ట్రం, సమస్యల పద్మవ్యూహంలో చిక్కుకుంది.

52. జీవన ఘోష: [బతుకు పోరాటంలో నుండి వచ్చిన ఉరుములాంటి శబ్దం]

పేదవారి జీవనఘోషను ఎవరూ పట్టించుకోరు.

53. ఊపిరాడని: [ఏమి చేయాలో అర్థం కాని స్థితి]

నాకు నగరంలో ఊపిరాడని పనులున్నాయి.

54. మెర్క్యురీ నవ్వు: [తెచ్చి పెట్టుకున్న అసహజ నవ్వు]

కొందరు సినీతారలు కేవలం మెర్క్యురీ నవ్వులతో జీవిస్తుంటారు.

55. పఠనీయ గ్రంథం: [చదువ దగిన పుస్తకం]

మహాభారతము అందరికీ పఠనీయ గ్రంథం.

56. ఏకతాటిపై: [ఒకే మాట పై]

ప్రజలంతా ఏకతాటిపై నిలవాలి. అప్పుడే దేశ ప్రగతి సాధ్యం అవుతుంది.

57. మచ్చుతునక: [ ఒక వస్తువు లేదా సమూహం యొక్క నాణ్యత, స్వభావం లేదా గొప్పతనాన్ని తెలియజేసే ఒక చిన్న భాగం లేదా ఉదాహరణ అని అర్థం. ]

తెలంగాణ వైభవానికి నల్గొండకోట ఒక మచ్చుతునక.

58. నిరంతరం: [ఎల్లప్పుడూ]

పిల్లలు నిరంతరం చదువులపై దృష్టి పెట్టాలి.

**59.** మహమ్మారి: [గొప్ప మృత్యుదేవత]

నేటికీ వరకట్న మహమ్మారికి ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి.

**60.** సొంతకాళ్ళపై నిలబడడం: [ఎవరి మీద ఆధారపడక పోవడం]

చదువుకున్న ప్రతి వ్యక్తి కష్టపడి సంపాదించి, సొంతకాళ్ళపై నిలబడాలి.

**61.** అంకితం కావడం: [వేరే ఏ ఆలోచన లేకుండా]

దేశ ప్రజలందరూ త్రికరణశుద్ధిగా దేశ సేవకు అంకితం కావాలి.

**62.** నైతిక మద్దతు: [న్యాయమైన తోడ్పాటు]

ప్రజల నుండి నైతిక మద్దతు లభిస్తేనే ప్రభుత్వము సాఫీగా నడుస్తుంది.

**63.** గట్టెక్కించు: (కష్టాలు తీర్చడం)

నా మిత్రుడు కాలువలోకి జారిన నన్ను ఎలాగో గట్టెక్కించాడు.

**64.** అవగతమగు: [అర్థం కావడం]

నా మిత్రుని నిజస్వరూపం, నాకు అవగతము అయ్యింది.

**65.** లిఖితబద్ధం: [వ్రాయ బడినదిగా]

మా గ్రామ పూర్వచరిత్రను మా పూర్వీకులు లిఖితబద్ధం చేశారు.

**66.** చూరగొన గలుగు: [కొల్లగొట్ట గలుగు]

నిస్వార్థపరుడైన నాయకుడే, ప్రజల విశ్వాసాన్ని చూరగొనగలుగుతాడు.

**67.** భాసిల్లు: [ప్రకాశించు]

మన తెలంగాణ రాష్ట్రం, సకలసంపదలతో భాసిల్లుతోంది.

**68.** ఉద్బోధించు: [బోధించు]

గాంధీజీ కులమత భేదాలనూ, అవినీతినీ రూపుమాపాలని, ప్రజలకు ఉద్బోధించారు.

**69.** దైన్యస్థితి : [సహాయం లేకపోవడం, లేదా నిస్సహాయత]

ప్రజల దైన్యస్థితిని తొలగించడానికి, యత్నించినవారే, సరియైన ప్రజాప్రతినిధులు.

**70.** నరరూప రాక్షసుడు: [మానవ రూపంలో ఉన్న రాక్షసుడు]

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాలకుడు నరరూపరాక్షసుడితో సమానం.

**71.** కొంపముంచు: [తీరని నష్టం కలిగించడం ]

గ్రామంలో సారా దుకాణం తెరిచి, ప్రభుత్వం మా ప్రజల కొంపముంచింది.

**72.** ముచ్చటాడు: [మాట్లాడడం]

నా స్నేహితుడు పిల్లలతో ముచ్చటాడుతూ కాలక్షేపం చేస్తాడు.

**73.** వరుసవావి: [ బంధుత్వ వరుసలు లేదా చుట్టరికపు సంబంధాలను సూచించే పద్ధతి]

వరుసవావి లేకుండా, అందరితో వేళాకోళాలు పనికిరావు.

**74.** నీళ్ళువదలు: [ఆశలు వదిలేయడం ]

బ్యాంకు దివాళా తీయడంతో, మా డిపాజిట్టు సొమ్ముకు నీళ్ళు వదలుకున్నాము.

**75.** **కొంపలార్చు:** [వ్యక్తి లేదా కుటుంబం యొక్క సర్వస్వాన్ని నాశనం చేయడం]
దుర్మార్గులు పేదల కొంపలార్పడానికి సైతం వెనుకంజవేయరు.

**76.** **అనిదంపూర్వము:** [ఇంతకుముందు ఎప్పుడూ జరగని లేదా కనిపించని విషయం]
మోడీ ప్రధాని కావడంతో, భారతదేశానికి (పూర్వమందులేని) అనిదంపూర్వమైన విఖ్యాతి వచ్చింది.

**77.** **సత్రముల్ పెట్టు:** [పుణ్యక్షేత్రాలలో యాత్రికుల కోసం లేదా పేదల కోసం ఉచిత భోజన వసతి కల్పించే ధర్మశాలలను (సత్రాలను) స్థాపించడం అని అర్థం]
శివరామ గుప్తగారు తిరుపతిలో సత్రములు పెట్టించారు.

**78.** **ముసురుకొను:** [నలువైపులా కమ్ముకోవడం, గుండ్రంగా చుట్టుముట్టడం లేదా ఆవహించడం అని అర్థం]
కష్టాలు ముసురుకొన్న ధైర్యం విడిచి పెట్టకూడదు.

**79.** **ప్రాణంపోయు:** [కొత్త ఉత్సాహాన్ని తీసుకురావడం, ప్రాణం పోయడం, చైతన్యం కల్పించడం అని అర్థం]
ప్రాణం పోయు వైద్యుడు దైవంతో సమానం.

**80.** **గొంతు వినిపించు:** [తమ అభిప్రాయాలను, భావాలను లేదా అవసరాలను నిర్భయంగా, స్పష్టంగా ఇతరులకు తెలియజేయడం]
నీ అభిప్రాయాన్ని ఇతరులు అంగీకరించకపోయినా నీ గొంతు వినిపించుట మానకు.

**81.** **యజ్ఞం:** [ ఏదైనా ఒక గొప్ప లక్ష్యం కోసం, కఠినమైన నిబద్ధతతో, స్వార్థం లేకుండా చేసే భారీ పని ]
ఈ రోజులలో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం ఒక మహాయజ్ఞం.

**82.** **అక్షరాలా:** [ ఒక విషయం, వాక్యం లేదా అర్థాన్ని మార్చకుండా ఉన్నది ఉన్నట్లుగా, ఏమాత్రం అతిశయోక్తి లేకుండా లేదా అలంకారికం కాకుండా, యథాతథంగా వివరించడం]
మీరు చెప్పిన మాట, అక్షరాలా సరిపోయింది.

**83.** **ఆనందోత్సాహాలు:** [ఒక సామాజిక, వ్యక్తిగత వేడుక లేదా విజయాన్ని సూచించే భావోద్వేగం]
తెలంగాణ రాష్ట్రం ఆవిష్కరణం కాగానే ప్రజలు ఆనందోత్సాహాలతో పొంగులెత్తారు.

**84.** **రాచఠీవి:** [గంభీరమైన ప్రవర్తన]
ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో, ప్రజలు రాచఠీవితో తిరుగుతున్నారు.

**85.** **నివాళులు అర్పించు:** [ ఒక వ్యక్తి మరణం తర్వాత, వారి జ్ఞాపకార్థం లేదా వారి సేవలకు గుర్తింపుగా గౌరవాన్ని, కృతజ్ఞతను లేదా ప్రశంసలను ప్రకటించడం]
తెలంగాణ అమరవీరులకు ప్రజలు నివాళులర్పించారు.

**86.** **ఆదుకోవడం:** [సహాయం చేయడం లేదా రక్షించడం]
వరద బాధితుల్ని ప్రభుత్వాలు ఆదుకోవాలి.

**87.** **భాషా సంస్కృతులు:** [ ఒక భాషా సమూహం యొక్క ఆలోచనలు, విలువలు, నమ్మకాలు, ఆచారాలు మరియు వారసత్వ సంపదను ప్రతిబింబించే సామాజిక-భాషా విధానం]
ప్రతి రాష్ట్ర ప్రభుత్వము తమ భాషా సంస్కృతులను కాపాడాలి.

**88.** **ఆవిర్భవించు:** [ ఉద్భవించడం, పుట్టడం, వెలవడం లేదా బయటపడటం అని అర్థం ]
2014 లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.

89. బుద్ధిబలం: [తెలివితేటలు, విచక్షణ జ్ఞానం, మరియు సమయస్ఫూర్తిని ఉపయోగించి క్లిష్ట పరిస్థితులను అధిగమించే సామర్థ్యం]
భుజబలం కన్నా బుద్ధిబలం గొప్పది.

90. పాటుపడడం: [ఒక లక్ష్య సాధన కోసం, శ్రేయస్సు కోసం లేదా జీవనోపాధి కోసం కష్టపడి పనిచేయడం]
సైనికులు దేశ రక్షణ కోసం అహర్నిశలు పాటుపడుతుంటారు.

91. వ్యాప్తి: [ఏదైనా ఒక వస్తువు, విషయం లేదా వార్త నలువైపులా విస్తరించడాన్ని లేదా ప్రాచుర్యం పొందడం]
సుగంధ పరిమళాల సువాసన ఆ ప్రాంతమంతా వ్యాప్తి చెందుతుంది.

92. జంకని అడుగులు: [దేనికీ భయపడకుండా, సంకోచించకుండా లక్ష్యం వైపు సాగే ధైర్యవంతమైన ప్రయాణం]
దేశ సైనికుల జంకని అడుగులే, మన దేశానికి శ్రీరామరక్ష.

93. ఎడారి దిబ్బలు: [బలమైన గాలి చర్య వల్ల ఎడారి ప్రాంతాలలో ఇసుక పేరుకుపోయి ఏర్పడే కొండల వంటి ఆకారాలు]
ఒంటెలు ఎడారిదిబ్బలను దాటుకుంటూ వేగంగా నడుస్తాయి.

94. చెరగని త్యాగం: [ఒక మంచి ఆశయం కోసం లేదా ఇతరుల మేలు కోసం తమ ప్రాణాలను, సుఖాలను శాశ్వతంగా వదులుకోవడం]
బలి చక్రవర్తి చేసిన చెరగని త్యాగం వల్ల, అతడు విష్ణుమూర్తికి ప్రియుడు

95. మనసు కరగు : [అంటే ఒక వ్యక్తి పట్ల లేదా ఒక విషయం పట్ల జాలి, ప్రేమ లేదా సానుభూతి కలగడం]
అందరి మనస్సులు కరిగేలా ఆమె ఏడ్చింది.

96. జడిపించు: [భయపెట్టడం, గద్దించడం లేదా జంకించడం]
బూచాడు వస్తున్నాడని మా బామ్మ నన్ను జడిపించేది.

97. గుండెలు పగులు: [తీవ్రమైన దుఃఖం, బాధ లేదా షాక్‌కు గురవడం]
భూకంప బాధితులు గుండెలు పగిలేలా ఏడ్చి, సొమ్మసిల్లి పడ్డారు.

98. ఎత్తులకెదుగు: [ఒక వ్యక్తి తన జీవితంలో, వృత్తిలో లేదా జ్ఞానంలో క్రమంగా అభివృద్ధి చెందడం]
ఎంత ఎత్తుల కెదిగినా, బుద్ధిమంతుడు తన మూలాన్ని మరచిపోడు.

99. పుట్టినిల్లు: [ జన్మించిన ఇల్లు, ఏదైనా ఒక అంశానికి కేంద్రంగా లేదా ప్రారంభ స్థానం ]
వరంగల్లు నగరం, కాకతీయ చారిత్రక వైభవానికి పుట్టినిల్లు.

100. పాటుపడడం: [ఒక లక్ష్య సాధన కోసం, శ్రేయస్సు కోసం లేదా జీవనోపాధి కోసం కష్టపడి పనిచేయడం ]
ప్రతి వ్యక్తి తన జీవితాన్ని సుఖంగా సాగించడానికి పాటుపడడం తప్పదు.

101. పీడవదలడం: [నశించడం, నిర్మూలనమవడం లేదా కష్టాల నుంచి విముక్తి పొందడం ]
దేశం బాగుపడాలంటే అవినీతి పీడవదలడం అతిముఖ్యం.

102. తలదాచుకోవడం: [ ఒక సురక్షితమైన ప్రదేశంలో ఆశ్రయం పొందడం]
తుపానుకు ఇల్లు కూలడంతో, రామయ్యకు తానూ, పిల్లలూ, తలదాచుకోవడం ఎలాగో తెలియలేదు.

103. జనసమ్మర్దము: [పరిమిత ప్రదేశంలో ఎక్కువ మంది ప్రజలు లేదా వస్తువులు చేరడం ]
గోదావరి పుష్కర కాలంలో రాజమండ్రిలో జనసమ్మర్దము విపరీతంగా ఉంది.

104. రాకపోకలు: [అంటే ప్రజలు, వాహనాలు, లేదా వస్తువులు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లడం లేదా రావడం, అంటే ప్రయాణించడం అని అర్థం ]
మాకు, మా మేనమామగారికీ మధ్య రాకపోకలు లేవు.

105. రూపు రేఖలు: [ ఒక వ్యక్తి లేదా వస్తువు యొక్క బాహ్య స్వరూపం లేదా ఆకృతి ]
వేసవిలో పొలం పనుల ఒత్తిడితో మా అన్న రూపురేఖలు మారిపోయాయి.

106. పెంపుసొంపులు: [ అభివృద్ధి మరియు అందం]
నగరం పెంపు సొంపులకై ముఖ్యమంత్రిగారు బాగా కష్టపడుతున్నారు.

107. మిరుమిట్లు గొలుపు: [అతి ప్రకాశవంతమైన కాంతి వల్ల కళ్ళు సరిగ్గా కనిపించకుండా పోవడం లేదా కళ్ళు చెదిరిపోవడం]
సర్కసువారు ఏర్పాటుచేసిన దీపకాంతులు కళ్ళకు మిరుమిట్లు గొలుపుతున్నాయి.

108. పటాటోపము: [ అహంకారపూరిత ప్రవర్తన లేదా గొప్పలకు పోయే స్వభావం]
నేటి కాలంలో రెవెన్యూ ఉద్యోగుల పటాటోపము హెచ్చుగా ఉంటోంది.

109. భోగలాలసులు: [విలాసవంతులు]
సుల్తానుల కాలంలో రాజోద్యోగులు భోగలాలసులుగా ఉండేవారు.

110. భిక్షాటనము: [ఇతరుల నుండి డబ్బు, ఆహారం లేదా ఇతర వస్తువులను ప్రతిఫలం ఆశించకుండా సహాయంగా అడగడం లేదా యాచించడం ]
పూర్వం విద్యార్థులు భిక్షాటనం చేసుకొని, చదువుకొనేవారు.

111. అర్ఘ్యపాద్యములు: [పూజా సమయంలో దేవునికి లేదా అతిథులకు గౌరవసూచకంగా సమర్పించే జలం]
భగవంతునికి అర్ఘ్యపాద్యములిచ్చి పూజించాలి.

112. ఆకంఠంబుగ: [ కంఠం వరకు లేదా గొంతు వరకు అని అర్థం]
అతిథులందరికీ ఆకంఠముగా భోజన ఫలహారాలు అందించారు.

113. భక్తి విశ్వాసములు: [దైవం పట్ల అచంచలమైన ప్రేమ, నమ్మకం మరియు శరణాగతిని సూచించే ఆధ్యాత్మిక భావనలు]
ప్రజలందరికీ రాజుపై భక్తివిశ్వాసాలు ఉండాలి.

114. అంగలార్చు: [గంతులు వేయు]
తనకు సమాన వాటా ముట్టలేదని, రవి అంగలార్చాడు.

115. హెచ్చుకుందాడు: [నిందించు]
పెద్దవారి మనస్సులు గమనించకుండా, వారిని చిన్నవారు హెచ్చుకుందాడరాదు.

116. కటకటంబడు: [కోపగించు]
తమకు పదవులు దక్కలేదని, స్వరాజ్పార్టీ వారు, కటకటపడ్డారు.

**117.** మహాప్రసాదము: [ గొప్ప అనుగ్రహము]

శిష్యులు గురువులు చెప్పిన మాటలను, మహాప్రసాదంగా స్వీకరించాలి.

**118.** ఒడిసిపట్టు: [దేనినైనా గట్టిగా పట్టుకోవడం, పుచ్చుకోవడం, లేదా సద్వినియోగం చేసుకోవడం అని అర్థం ]

ప్రతి వర్షపు చినుకునూ సముద్రంపాలు కాకుండా ఒడిసిపట్టాలి.

**119.** ఆదానప్రదానాలు: [ఇచ్చి పుచ్చుకోవడాలు]

కార్యం నెరవేరాలంటే, ఆదానప్రదానాలు రెండూ ఉండాలి.

**120.** విశిష్టస్థానం: [అత్యంత ప్రాముఖ్యత, ప్రత్యేకత లేదా ఉన్నతమైన స్థానం ఉండటం ]

తెలంగాణ కవులలో దాశరథి గార్కి ఒక విశిష్టస్థానం ఉంది.

**121.** అపూర్వంగా: [మునుపెన్నడూ లేనిది, అసాధారణమైనది, లేదా విలక్షణమైనది ]

మహాత్మా గాంధీ చిత్రాన్ని, నిర్మాత అపూర్వంగా నిర్మించాడు.

**122.** హృదయ విదారకం: [అత్యంత బాధాకరమైన విషయం లేదా సన్నివేశం. ]

భూకంప బాధితుల కష్టాలు వినడానికే హృదయ విదారకంగా ఉన్నాయి.

**123.** అతలాకుతలం: [తీవ్రమైన అలజడి, తాఱుమాఱు, కిందుమీదు, లేదా అల్లకల్లోలం అవ్వడం]

భూకంపం రావడంతో, మా బ్రతుకులు అతలాకుతలం అయ్యాయి.

**124.** హృదయ సంస్కారం: [మంచి-చెడులను విచారించి, సన్మార్గంలో నడుచుకునే ఉన్నతమైన వ్యక్తిత్వం, దయ, కరుణ మరియు క్రమశిక్షణ వంటి సుగుణాలను అలవర్చుకోవడం]

నా మిత్రుడు మంచి హృదయ సంస్కారంతో పేదవారిని ఆదుకుంటాడు.

**125.** సామాజిక పరిణామం: [ సమాజం యొక్క నిర్మాణాలు, ఆచారాలు మరియు ప్రవర్తనా విధానాలలో కాలక్రమేణా వచ్చే క్రమబద్ధమైన మార్పు]

సంస్కర్తలు, తమ శక్తి కొద్దీ మంచి సామాజిక పరిణామం తీసుకురాడం కోసం కృషి చేసారు.

**126.** భారతీయ సంస్కృతి: [భారతీయ సంస్కృతి వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచంలోని అత్యంత పురాతనమైన మరియు వైవిధ్యభరితమైన సంస్కృతులలో ఒకటి ]

వివేకానంద స్వామి దేశ విదేశాల్లో మన భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని ప్ర చేశారు.

**127.** ఉన్నత శిఖరాలు: [వ్యక్తులు తమ జీవితంలో, చదువులో లేదా వృత్తిలో అత్యున్నత స్థానాలను, విజయాన్ని (ఉద్యోగం, ఉన్నత చదువులు, కీర్తి) సాధించడం ]

ప్రతి వ్యక్తి తన జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోడానికి కృషిచేయాలి.

**128.** విరివిగా: [అధికంగా, విస్తారంగా, పుష్కలంగా లేదా విస్తృతంగా అని అర్థం ]

మార్కెట్లోకి అరటి పండ్లు విరివిగా వసున్నాయి.

**129.** పట్టుదల: [కష్టాలు ఎదురైనప్పటికీ, ఒక లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరాయంగా, దృఢ నిశ్చయంతో ప్రయత్నాన్ని కొనసాగించడం. ]

పట్టుదలతో ఎంతటి కార్యమయినా సాధించవచ్చు.

# పదజాలం

## అర్థాలు

1. ఉద్దండ = గొప్ప
2. జలది = సముద్రం
3. దయిత = భార్య
4. నిరతము = ఎల్లప్పుడు
5. వాంఛితము = కోరిక
6. దనుజుడు = రాక్షసుడు
7. వదాన్యుడు = దాత
8. నీరజభవుడు = బ్రహ్మ
9. యాది = జ్ఞాపకం, స్మృతి
10. జయంతి = పుట్టిన దినం
11. నేస్తం = మిత్రుడు, స్నేహం
12. కృపాణం = కత్తి, ఖడ్గము
13. వార్ధి = సముద్రము
14. ఆశ = కాంక్ష, ఇచ్ఛ, కోరిక
15. వాంఛితము = కోరిక
16. సౌదామిని = మెరుపు
17. పొట్టాపతి = ఆకలి బాధ
18. పురాగా = మొత్తం,అంతా
19. బాట = తోవ, దారి, మార్గం
20. బండ జింకలు = గబ్బిలాలు
21. పాలిపెర = గుర్తు
22. క్షేత్రము = పొలము
23. ఆసరా = తోడు,అండ
24. కడగండ్లు = బాధలు, కష్టాలు
25. నిర్లిప్తత = ఉదాసీనత
26. కనకపు = బంగారపు
27. వేదండము = ఏనుగు
28. సౌజన్యం = మంచితనం
29. బుగులు = భయం
30. తొలి = మొదటి, ఆది
31. తటాకము = చెరువు
32. మహారవము = పెద్ద చప్పుడు
33. అభిప్సితము = కోరిక
34. జలధి = సముద్రం
35. ధనుజుడు = రాక్షసుడు
36. సోపతి = మిత్రుడు
37. చెలికాడు = మిత్రుడు
38. సొంపు = అందం
39. జయంతి = పుట్టిన దినం
40. వర్ధంతి = మరణించిన దినం
41. రోద = చప్పుడు
42. భానువు = సూర్యుడు
43. పొట్టాపతి = ఆకలి బాధ
44. చెవి వారిచ్చి = శ్రద్ధగా
45. నయ గారా = జలపాతం
46. ఉదాసీనత = నిర్లిప్తత
47. జాగరూకం = మేల్కొనడం
48. బుధుడు = విద్వాంసుడు
49. ప్రాశస్త్యం = ప్రశస్తి
50. తారా = చుక్క
51. పేర్మి = ప్రేమ
52. సూడిగముల = గాజులు
53. అయుతం = పదివేలు
54. ప్రక్షాళితం = కడిగిన, శుభ్రపరిచిన
55. పరిణామం = మార్పు
56. పాన్ దాన్ = తమలపాకుల పెట్టె
57. రిటైరు = పదవీ విరమణ
58. సద్గుణం = మంచి గుణం
59. మొహల్ల = వీధి
60. సురటీలు = విసన కర్రలు

## పర్యాయ పదాలు

1. రైతు = హాలికుడు, కర్షకుడు, సేద్యకుడు
2. ధాత్రి = పుడమి, భూమి
3. జలధి = సముద్రం, సాగరం
4. యాది = జ్ఞాపకం, గుర్తు
5. జాబులు = ఉత్తరాలు, లేఖలు
6. బిడ్డ = పుత్రిక,కూతురు
7. సదనం = నిలయం, గృహం
8. నేస్తం = మిత్రుడు, స్నేహితుడు
9. ఆశ = కాంక్ష, ఇచ్ఛా, కోరిక
10. దేవనది = సుర నది, గంగా
11. పురాగా = మొత్తం, అంతా
12. బాట = తోవ, దారి, మార్గం
13. నగరం = పురము, పట్టణం
14. తొలి = మొదలు, ఆది
15. తోడు = ఆసరా, అండ
16. వాహిని = నది, నీరు
17. రాక్షసులు = అసురుల, దానవులు
18. సిరి = సంపద, ధనము
19. పుడమి = వసుధ, ధరణి
20. చరణము = పాదము, అడుగు
21. వెన్నెల = జ్యోత్స్న, కౌముది
22. సంబురం = సంతోషం, ఆనందం
23. భాష్పాలు = కన్నీళ్లు, అశ్రువులు
24. సంస్కరణ = బాగు చేయడం, చెడును రూపు మాపడం
25. పత్ని = భార్య, భర్తకు అర్థాంగి
26. జలం = సలిలం , ఉదకము
27. కనకం = బంగారం, హేమం
28. శిష్యులు = చాత్రులు, అంతేవాసులు
29. నెయ్యి = ఆజ్యం, ఘృతం
30. బ్రాహ్మణుడు = భూసురుడు, విప్రుడు
31. పసిడి = బంగారం , పుత్తడి
32. కథా = గాథ, కథ
33. భూమిక = మున్నుడి, ముందుమాట
34. పరిణయము = పెళ్లి, వివాహం
35. అండ = ఆసరా, తోడు
36. అపూటం = పూర్తిగా , సాంతం
37. ఉన్నతి = వికాసం, ప్రగతి, అభివృద్ధి
38. పానుపు = పరుపు, పడక
39. త్యాగం = ఈవి, ఈగి
40. పొంకంగా = సొంపుగా, అందంగా
41. భండనం = రణము, యుద్ధము
42. వెచ్చించు = వినియోగించు, కర్చు చేయు
43. తారలు = నక్షత్రాలు, చుక్కలు
44. చిత్తము = మనసు, హృదయము
45. జలజము = పద్మము, కమలము
46. విప్రుడు = బ్రాహ్మణుడు, భూసురుడు
47. వర్షము = సంవత్సరము, ఏడాది
48. వెన్నెల = చంద్రిక, కౌముది, జ్యోత్స్న
49. హాటకం = బంగారం, హొన్ను, కాంచనం
50. విషాదం = బాధ, దుఃఖం
51. వేదండము = ఏనుగు, కరి, గజము
52. భర్త = నాథుడు, మొగుడు, పతి, దవుడు
53. భార్య = పత్ని, దయిత, దార, జాయ
54. సొంపు = సోయగం, అందం
55. కుత్తుక = గొంతు, మెడ
56. తరువు = చెట్టు, మహీరము
57. మనిషి = మానవుడు, నరుడు
58. కోట = ఖిల్లా , దుర్గము
59. రవము = శబ్దము, ధ్వని
60. వంక = ఆందోళన, కంగారు

## నానార్థాలు

1. కులం = వంశం, శరీరం, ఇల్లు
2. చిత్రం = అద్భుత రసం, చిత్తరువు
3. వర్షం = వాన , సంవత్సరం
4. మిత్రుడు = సూర్యుడు, స్నేహితుడు
5. ఉత్తరము = దిక్కు, లేఖ
6. సాహిత్యము = కలయిక, వాఙ్మయము
7. కాలము = నలుపు, సమయం
8. ఆశ = దిక్కు,కోరిక
9. అంబరం = వస్త్రం, ఆకాశం
10. ధాత్రి = నేల, దాది
11. జాతి = కులము, వంశం
12. బుధుడు = బుధ గ్రహం, పండితుడు
13. చిత్తము = మనసు, అట్లాగే
14. సిరి = సంపద, లక్ష్మి
15. అర్థము = శబ్దార్థము, ప్రయోజనం
16. నివాళులు = నీరాజనం, దీపం
17. నామధేయం = పేరు, కీర్తి,హారం
18. మూడు = ఒక అంకె,కాలం చెల్లు
19. గురువు = తండ్రి, ఉపాద్యాయుడు
20. గృహం = నివాసం, భవనం
21. ఆనంద భాష్పాలు = దుఃఖం, సంతోషం
22. సుధలు = అమృతం, సున్నం
23. కవి = కవిత్వం చెప్పేవాడు, పండితుడు
24. కనకం = బంగారం, ఉమ్మెత్త, సంపెంగ
25. కులము = వంశం, జాతి, శరీరం, ఇల్లు
26. గురువు = ఉపాధ్యాయుడు, తండ్రి, బృహస్పతి, అన్న, రెండు మాత్రల కాలంలో ఉచ్చరించబడేది
27. ఘనము = మేఘము, ఏనుగు, కఠినం, గొప్పది, గట్టి
28. చిత్రము = అద్భుతరసం, ఆశ్చర్యం, చిత్తరువు (బొమ్మ), పదచమత్కారం
29. జీవనము = బ్రతుకు నీళ్ళు, గాలి, ప్రాణం .
30. పణం = పందెం, మూలి, వెల, ధనం
31. పేరు = నామధేయం, కీర్తి, అధికం, హారం
32. భీముడు = ధర్మరాజు తమ్ముడు, భయంకరుడు, శివుడు
33. బాష్పము = కన్నీరు, ఆవిరి, ఇనుము
34. రాజు = ప్రభువు, ఇంద్రుడు, చంద్రుడు, యక్షుడు
35. క్షేత్రము = చోటు, పుణ్యస్థానం, భూమి, శరీరం
36. స్కంధము = కొమ్మ, ప్రకరణం, సమూహం, శరీరం
37. మబ్బులు = మేఘము , చీకటి
38. హరి = విష్ణువు, ఇంద్రుడు, గుఱ్ఱం, దొంగ, సింహం, కోతి

## ప్రకృతి - వికృతి

1. ఆశ్చర్యం – అచ్చెరువు
2. భాగ్యం – బాగ్గెం
3. గృహము – గీము
4. విష్ణువు – వెన్నుడు
5. స్త్రీ – సిరి
6. ఆజ్ఞ – ఆన
7. కావ్యము – కబ్బము
8. సహజము – సాజము
9. స్నేహితుడు – నెయ్యుడు
10. యోధులు – జోధులు
11. ప్రయాణం – పయనం
12. మృత్యువు – మిత్తి
13. ఆధారం – ఆదరువు
14. పక్షం – పక్కి
15. కష్టం – కస్తి
16. శాస్త్రము – చట్టము
17. కార్యం – కర్జం
18. ధర్మం – ధమ్మం
19. పుస్తకం – పొత్తం
20. ఆకాశం – ఆకసం
21. హృదయం – ఎద
22. యజ్ఞము – జతనం
23. స్థలము – తలము
24. బంతి – పంక్తి
25. స్తంభం – కంబం
26. ముఖము – మొగము
27. వేషము – వేసము
28. కథ – కత
29. అపూర్వం – అపురూపం
30. కవిత – కైత

## వ్యుత్పత్త్యర్థాలు

1. జలధి: జలములు దీనిచే ధరించ బడును.(సముద్రం)
2. హరుడు: ప్రళయ కాలమున సర్వమును హరించు వాడు.(విష్ణువు)
3. నీరజభవుడు: కమలము నందు పుట్టిన వాడు. లేదా నీరజము నందు పుట్టినవాడు.(బ్రహ్మ)
4. విష్ణువు: విశ్వమంతా వ్యాపించవాడు.
5. భాష : భాషించినది లేదా భాషించ బడినది.
6. అధ్యక్షుడు: చర్యలను కనిపెట్టి చూసేవాడు.
7. గురువు: అందకారమనే అజ్ఞానాన్ని భేదించేవాడు
8. భవాని : భవిని యొక్క భార్య
9. ముత్తైదువ: ఐదు రకాల ముత్తులను కలిగి ఉన్న స్త్రీ.
10. వేద వ్యాసుడు: వేదములను విభాగము చేసి లోక వ్యాప్తి చేసిన ముని
11. జ్ఞానం:దీని చేత జ్ఞాన యుక్తులగుదురు
12. దాశరథి: దశరథుని కుమారుడు
13. ముని : మౌనంగా ఉండే వాడు
14. విద్యార్థి: విద్యను అర్థించు వాడు
15. మచ్చె కంటి: చేపల వంటి కన్నులు కలది
16. పారాశర్యుడు: పరాశర మహర్షి కుమారుడు
17. అతిథి: తిథి నియమం లేకుండా వచ్చేవాడు
18. భానువు: ప్రకాశించు వాడు
19. ఆయుధము: యుద్ధము చేయుటకు తగిన సాధనం
20. భాగీరథి: భగీరథుని చే తీసుకురాబడినది
21. త్రివిక్రముడు: ముల్లోకములను ఆక్రమించినవాడు
22. విశ్వంబరుడు: విశ్వమును భరించేవాడు

# వ్యాకరణ అంశాలు

## సంధులు

☞ వ్యాకరణ భాషలో రెండు స్వరాల కలయికను సంధి అంటారు.

☞ రెండు అచ్చుల మధ్య జరిగే మార్పును సంధి కార్యం అంటారు.

☞ సంధి జరిగే మొదటి పదం చివరి అక్షరంలోని అచ్చును 'పూర్వ పదం' అంటారు.

☞ సంధి జరిగే రెండవ పదం మొదటి అక్షరంలోని అచ్చును 'పర పదం ' అంటారు.

ఉదా : రామ + అయ్యా: ' రామ' లోని 'మ' లో 'అ' పూర్వ పదం 'అయ్యా' లోని 'అ ' పర పదం

**అత్వ సంధి(అకార సంధి ):** అత్తునకు సంధి బహుళంగా వస్తుంది.

ఉదా :- 1) మేనల్లుడు = మేన + అల్లుడు 3) లేకేమి = లేక + ఏమి

2) రాకుంటే = రాక + ఉంటే 4) పోవుటెట్లు = పోవుట + ఎట్లు

**ఇత్వ సంధి ( ఇకార సంధి):** ఏమ్యాదులకు ఇత్తునకు సంధి.

ఉదా :- 1) ఏమంటివి = ఏమి + అంటివి 3) పైకెత్తినారు = పైకి + ఎత్తినారు

2) వచ్చిరిపుడు = వచ్చిరి + ఇపుడు 4) మనిషన్నవాడు = మనిషి + అన్నవాడు

**ఉత్వ సంధి ( ఉకార సంధి ):** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి నిత్యంగా వస్తుంది.

ఉదా :- 1) రాముడతడు = రాముడు + అతడు 3) మనమున్నాము = మనము + ఉన్నాము

2) అతడెక్కడ = అతడు + ఎక్కడ 4) మనసైన = మనసు + ఐన

**యడాగమ సంధి :** సంధి లేని చోట అచ్చుల మధ్య 'య్' వచ్చి చేరడాన్ని "యడాగమం" అంటారు.

ఉదా :- 1) మాయమ్మ = మా + అమ్మ 2) మాయిల్లు = మా + ఇల్లు

3) హరియతడు = హరి + అతడు

**ఆమ్రేడిత సంధి :** అచ్చునకు ఆమ్రేడితం పరమైతే సంధి తరచుగా వస్తుంది.

ఉదా :- 1) ఆహాహా = ఆహా + ఆహా 3) ఔరౌర = ఔర + ఔర

2) అరెరె = అరె + అరె 4) ఏమిటేమిటి = ఏమిటి + ఏమిటి

**గసడదవాదేశ సంధి :** ప్రథమ మీద పరుషాలకు గ, స ,డ , ద ,వ లు బహుళంగా వస్తాయి.

ఉదా :- 1) కొలువుసేసి = కొలువు + చేసి 3) కూరగాయలు = కూర + కాయ

2) పాలువోయక = ఆలు + పోయక 4) తల్లిదండ్రులు = తల్లి + తండ్రి

**త్రిక సంధి :** త్రికము మీది అసంయుక్త హల్లునకు ద్విత్వం బహుళంగా వస్తుంది .
ద్విరుక్తమైన హల్లు పరమైనపుడు, అచ్చికమైన దీర్ఘానికి హ్రస్వం వస్తుంది.

ఉదా :- 1) ఇక్కాలము = ఈ + కాలము    3) అక్కోమరుండు = ఆ + కొమరుండు
2) ఎవ్వాడు = ఏ + వాడు    4) అచ్చోట = ఆ + చోట

**ఆ , ఈ , ఏ లు త్రికం అనబడుతాయి**

**రుగాగమ సంధి :** పేదాది శబ్దాలకు 'ఆల' శబ్దం పరమైతే కర్మదారాయం లో రుగాగం వస్తుంది .

ఉదా :- 1) మనుమరాలు = మనుమా + ఆలు    3) ధీరురాలు = ధీరు + ఆలు
2) పేదరాలు = పేద + ఆలు    4) బాలెంతరాలు = బాలెంత + ఆలు

**సవర్ణ దీర్ఘ సంధి:** అ, ఇ , ఉ, ఋ లకు అవే అచ్చులు పరమైతే వాని దీర్ఘాలు ఎకాదేశంగా వస్తాయి .

ఉదా :- 1) రామానుజుడు = రామ + అనుజుడు    2) రామాలయం = రామ + ఆలయం
3) భానూఉదయం = భాను + ఉదయం    4) కవీంద్రుడు = కవి + ఇంద్రుడు
5 ) పిత్రృణం = పితృ +ఋణం    6) వదూపేతుడు = వధు + ఉపేతుడు

**గుణసంధి :** ఆకారానికి ఇ , ఉ , ఋ పరమైతే ఏ, ఓ , అర్ లు క్రమంగా ఎకాదేసంగా వస్తాయి .

ఉదా :- 1) రాజేంద్రుడు = రాజ + ఇంద్రుడు    2 ) పరోపకారం = పర + ఉపకారం
3) రాజర్షి = రాజ + ఋషి    4) మహోన్నతి = మహా + ఉన్నతి

**యణాదేశ సంధి:** ఇ , ఉ, ఋ లకు అసవర్ణ అచ్చులు పరమైతే య , వ ,ర లు వస్తాయి .

ఉదా :- 1) అత్యవసరం = అతి + అవసరం    2) ప్రత్యేకం = ప్రతి + ఏకం
3) అణ్వస్త్రం = అణు + అస్త్రం    4) పిత్రార్జితం = పితృ + ఆర్జితం
5 ) పిత్రృణం = పితృ +ఋణం

**వృద్ధి సంధి :** అకారినికి ఏ , ఐ లు పరమైతే 'ఐ ' కారము , ఓ , ఔ లు పరమైతే 'ఔ' కారము వస్తాయి.

ఉదా :- 1) వసుధైక = వసుధ + ఏక    2 ) సమైక్యం = సమ + ఐక్యం
3) వనౌసది = వన + ఔసది    4) పిత్రార్జితం = పితృ + ఆర్జితం

**అనునాసిక సంధి :** వర్గ ప్రతమాక్షరాలకు 'న' గాని , 'మ' గాని పరమైతే అనునాసికాలు ఆదేశంగా వస్తాయి.

ఉదా :- 1) వాఙ్మయం = వాక్ + మయం    2) జగన్నాథుడు = జగత్ + నాథుడు
3) అణ్వస్త్రం = అణు + అస్త్రం    4) పిత్రార్జితం = పితృ + ఆర్జితం
5 ) తన్మయం = తత్ + మయం

| క్రమ సంఖ్య | సంధి పదము | విడదీత | సంధి పేరు |
|---|---|---|---|
| 1 | వదాన్యోత్తమా | వదాన్య + ఉత్తమా | గుణసంధి |
| 2 | కులాచార్యుడు | కుల + ఆచార్యుడు | సవర్ణదీర్ఘ సంధి |
| 3 | ఇక్కాలము | ఈ + కాలము | త్రికసంధి |
| 4 | ఇష్టార్థంబులు | ఇష్ట + అర్థంబులు | సవర్ణదీర్ఘ సంధి |
| 5 | మాణవకోత్తమ | మాణవక + ఉత్తమ | గుణసంధి |
| 6 | అసురోత్తముడు | అసుర + ఉత్తముడు | గుణసంధి |
| 7 | దనుజేశ్వరుడు | దనుజ + ఈశ్వరుడు | గుణసంధి |
| 8 | వాఙ్మయం | వాక్ + మయం | అనునాసిక సంధి |
| 9 | కూరగాయలు | కూర + కాయ | గసడదవాదేశ సంధి |
| 10 | సీమోల్లంఘనం | సీమ + ఉల్లంఘనం | గుణసంధి |
| 11 | ముద్దరాలు | ముద్ద + ఆలు | రుగాగమ సంధి |
| 12 | జవరాలు | జవ + ఆలు | రుగాగమ సంధి |
| 13 | శ్రీమంతురాలు | శ్రీమంత + ఆలు | రుగాగమ సంధి |
| 14 | ఆంధ్రాంబిక | ఆంధ్ర + అంబిక | సవర్ణదీర్ఘ సంధి |
| 15 | గర్జాట్టహాసము | గర్జ + అట్టహాసము | సవర్ణదీర్ఘ సంధి |
| 16 | ఆసువోయుట | ఆసు + పోయుట | గసడదవాదేశ సంధి |
| 17 | భిక్షాటనంబు | భిక్ష + అటనంబు | సవర్ణదీర్ఘ సంధి |
| 18 | మునీశ్వరుడు | ముని + ఈశ్వరుడు | సవర్ణదీర్ఘ సంధి |
| 19 | పుణ్యాంగన | పుణ్య + అంగన | సవర్ణదీర్ఘ సంధి |
| 20 | పల్లెటూరు | పల్లె + ఊరు | టుగాగమ సంధి |
| 21 | జాతీయోద్యమం | జాతీయ + ఉద్యమం | గుణసంధి |
| 22 | మహోన్నతము | మహా + ఉన్నతము | గుణసంధి |
| 23 | రమ్యోద్యానములు | రమ్య + ఉద్యానములు | గుణసంధి |
| 24 | ఏకైకదృశ్యము | ఏక + ఏక దృశ్యము | వృద్ధిసంధి |
| 25 | పుట్టినిల్లు | పుట్టిన + ఇల్లు | అత్వసంధి |
| 26 | ప్రపంచపు అంగడి | ప్రపంచము + అంగడి | పుంప్వాదేశ సంధి |
| 27 | పుప్పొడి | పూవు + పొడి | ప్రాతాది సంధి |
| 28 | ప్రజాభిప్రాయం | ప్రజా + అభిప్రాయం | సవర్ణదీర్ఘ సంధి |
| 29 | ఊరూరు | ఊరు + ఊరు | ఉత్వసంధి |
| 30 | విశ్వనాథేశ్వరుడు | విశ్వనాథ + ఈశ్వరుడు | గుణసంధి |

# సమాసాలు

## విభక్తులు

- ఒక వాక్యం లోని వేరు వేరు పదాలకు అన్వయం కలిగించు పదాలను " విభక్తులు" అంటారు

### తెలుగు వ్యాకరణం - విభక్తులు మరియు ప్రత్యయాలు

| విభక్తులు | ప్రత్యయాలు |
|---|---|
| ప్రథమా విభక్తి | డు – ము – వు – లు |
| ద్వితీయా విభక్తి | నిన్ – మన్ – లన్ – కూర్చి – గురించి |
| తృతీయా విభక్తి | చేతన్ – చెన్ – తోడన్ – తోన్ |
| చతుర్థీ విభక్తి | కొరకున్ – కై |
| పంచమీ విభక్తి | వలనన్ – కంటెన్ – పట్టి |
| షష్ఠీ విభక్తి | కిన్ – కున్ – యొక్క – లోన్ – లోపలన్ |
| సప్తమీ విభక్తి | అందున్ – నన్ |
| సంబోధనా ప్రథమా విభక్తి | ఓరి – ఓయి – ఓసి |

**సమాసం:** వేరు వేరు అర్థాలు కల రెండు పదాలు కలిసి , ఏకంగా ఏర్పడితే దాన్ని 'సమాసం' అంటారు .

**దంద్వ సమాసం:** రెండు కాని, అంతకంటే ఎక్కువ కాని నామవాచకాల మద్య ఏర్పడే సమాసాన్ని 'దంద్వ సమాసం ' అంటారు.

ఉదా : - 1) అన్నదమ్ములు - అన్న, తమ్ముడు 2) తల్లిదడ్రులు – తల్లి, తండ్రి

3) మంచిచెడులు – మంచి, చెడు 4 ) కష్టసుఖాలు – కష్ట , సుఖము

**ద్విగు సామాసం :** సమాసంలో మొదటి పదంలో సంఖ్య గల సమాసాన్ని 'ద్విగు' సమాసం అంటారు.

ఉదా : - 1) నవరసాలు - నవ సంఖ్య గల రసాలు

2) రెండుజడలు – రెండు సంఖ్య గల జడలు

3) నాలుగు వేదాలు – సంఖ్య గల వేదాలు

**తత్పురుష సమాసం :** విభక్తి ప్రత్యాలు విగ్రహ వాక్యంలో ఉపయోగించే సమాసాలు ' తత్పురుష సమాసాలు

| సమాస పదం | విగ్రహ వాక్యం | సమాసం పేరు |
|---|---|---|
| మద్యాహ్నము | ఆహ్నము యొక్క మద్య | ప్రథమా తత్పురుష |
| జటాధారి | జడలను ధరించినవాడు | ద్వితీయ తత్పురుష |
| రాజ పూజితుడు | రాజు చే పూజితుడు | తృతీయ తత్పురుష |
| వంట కట్టెలు | వంట కొరకు కట్టెలు | చతుర్థి తత్పురుష |
| అగ్నిభయం | అగ్ని వల్ల భయం | పంచమ తత్పురుష |
| భుజభలం | భుజాల యొక్క భలం | షష్ఠి తత్పురుష |
| పుర జనులు | పురమునందు జనులు | సప్తమి తత్పురుష |

**విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం :** విశేషణం పూర్వపదంగా (మొదటి) ఉండే సమాసం .

ఉదా : తెల్ల గుర్రం – తెల్లదైన గుర్రం, ఇస్టార్థములు – ఇష్టమైన అర్థములు

**సంభావన పూర్వపద కర్మధారయ సమాసం :** సమాసం లోని పూర్వపదం సంజ్ఞావాచాకంగా , ఉత్తరపదం జాతి వాచకంగా ఉంటుంది .

ఉదా : కాశికా పట్టణం – కాశిక అను పేరు గల పట్టణం

తెలంగాణ రాష్ట్రము – తెలంగాణ అను పేరు గల రాష్ట్రం

**నైతత్పురుష సమాసం :** వ్యతిరేఖ పదాన్ని ఇచ్చే పదం .

ఉదా : అసత్యం – సత్యం కానిది , నిరాదారం – ఆదారం కానిది ,

అనుచితం – ఉచితం కానుది .

**బహువ్రీహి సమాసం:** అన్య పదార్థ ప్రాధాన్యం కలది. కింది ఉదాహరణను గమనించండి.

చక్రపాణి - చక్రం పాణియందు (చేతిలో) కలవాడు. 'విష్ణువు' అని దీని అర్థం. దీంట్లో సమాసంలోని రెండు పదాలకు అనగా "చక్రానికి" కాని "పాణికి" కాని ప్రాధాన్యం లేకుండా, ఆ రెండూ మరో అర్థం ద్వారా "విష్ణువును" సూచిస్తున్నాయి. ఇలా సమాసంలో ఉన్న పదాల అర్థానికి ప్రాధాన్యం లేకుండా, అన్యపదముల అర్థాన్ని స్ఫూరింపజేసే దాన్ని బహువ్రీహి సమాసం అంటారు. అన్య పదార్థ ప్రాధాన్యం కలది. 'బహువ్రీహి సమాసం'.

ఉదా: 1) నీలవేణి - నల్లని వేణి కలది.

2) నీలాంబరి - నల్లని అంబరము కలది

3) ముక్కంటి - మూడు కన్నులు గలవాడు

4) గరుడవాహనుడు - గరుత్మంతుడు వాహనంగా కలవాడు

5) దయాంతరంగుడు - దయతో కూడిన అంతరంగము కలవాడు.

6) చతుర్ముఖుడు - నాలుగు ముఖములు కలవాడు

| క్రమ సంఖ్య | సమాస పదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|
| 1 | వదాన్యోత్తముడు | వదాన్యులలో ఉత్తముడు | షష్ఠీ తత్పురుష సమాసం |
| 2 | నిమీలిత లోచనుడు | నిమీలితమైన లోచనములు గలవాడు | బహువ్రీహి సమాసం |
| 3 | సత్యహీనుడు | సత్యము చేత హీనుడు | తృతీయా తత్పురుష సమాసం |
| 4 | మానధనులు | మానమే ధనముగా గలవారు | బహువ్రీహి సమాసం |
| 5 | ఇష్టార్థములు | ఇష్టములైన అర్థములు | విశేషణ పూర్వపద కర్మధారయం |
| 6 | రాజవదన | రాజువంటి వదనము గలది | బహువ్రీహి సమాసం |
| 7 | మద మరాళగమన | మదించిన మరాళము వంటి గమనము | బహువ్రీహి సమాసం |
| 8 | దనుజేశ్వరుడు | దనుజులలో ఈశ్వరుడు | షష్ఠీ తత్పురుష సమాసం |
| 9 | అసురోత్తముడు | అసురులలో ఉత్తముడు | షష్ఠీ తత్పురుష సమాసం |
| 10 | దశ దిక్కులు | దశ సంఖ్య గల దిక్కులు | ద్విగు సమాసం |
| 11 | జీవధనములు | జీవమును, ధనమును | ద్వంద్వ సమాసం |
| 12 | యువతీయువకులు | యువతియు, యువకుడును | ద్వంద్వ సమాసం |
| 13 | నదీతరంగములు | నదుల యొక్క తరంగములు | షష్ఠీ తత్పురుష సమాసం |
| 14 | భూతప్రేతములు | భూతములును, ప్రేతములును | ద్వంద్వ సమాసం |
| 15 | బ్రతుకుత్రోవ | బ్రతుకు కొరకు త్రోవ | చతుర్థీ తత్పురుష సమాసం |
| 16 | సంధ్యాభానువు | సంధ్యయందలి భానువు | సప్తమీ తత్పురుష సమాసం |
| 17 | తెలుంగు కుర్రలు | కుర్రవారైన తెలుగులు | విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం |
| 18 | నలుదిక్కులు | నాలుగైన దిక్కులు | ద్విగు సమాసం |
| 19 | కాంతివార్ధులు | కాంతులు అనే వార్ధులు | రూపక సమాసం |
| 20 | మతపిశాచి | మతము అనేడి పిశాచి | రూపక సమాసం |
| 21 | కల్యాణఘంటలు | కల్యాణ ప్రదమయిన ఘంటలు | విశేషణ పూర్వపద కర్మధారయం |
| 22 | శ్రావణాభ్రము | శ్రావణము నందలి అభ్రము | సప్తమీ తత్పురుష సమాసం |
| 23 | తెలంగాణ రాష్ట్రం | తెలంగాణ అనేడి పేరుగల రాష్ట్రం | సంభావనా పూర్వపద కర్మధారయం |
| 24 | బీడెండ | బీడైన ఎండ | విశేషణ పూర్వపద కర్మధారయం |
| 25 | భిక్షాటనంబు | భిక్ష కొఱకు అటనము | చతుర్థీ తత్పురుష సమాసం |
| 26 | వనజనేత్ర | వనజముల వంటి (పద్మముల) నేత్రాలు కలది | బహువ్రీహి సమాసం |
| 27 | లేదీగెబోడి | లేత తీగవంటి శరీరం కలది | బహువ్రీహి సమాసం |
| 28 | అర్ఘ్య పాద్యములు | అర్ఘ్యమును, పాద్యమును | ద్వంద్వ సమాసం |
| 29 | భక్తి విశ్వాస తాత్పర్యములు | భక్తియు, విశ్వాసమును, తాత్పర్యమును | బహుపద ద్వంద్వ సమాసం |
| 30 | మధ్యాహ్నము | అహ్నము యొక్క మధ్య భాగము | ప్రథమా తత్పురుష సమాసం |

| క్రమ సంఖ్య | సమాస పదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|
| 31 | క్షుత్పిపాసలు | క్షుత్తుయును, పిపాసయును | ద్వంద్వ సమాసం |
| 32 | కాశికా పట్టణము | కాశిక అనే పేరుగల పట్టణం | సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం |
| 33 | ఆ కంఠము | కంఠము వరకు | అవ్యయీభావ సమాసం |
| 34 | మతిహీనులు | మతిచేత హీనులు | తృతీయా తత్పురుష సమాసం |
| 35 | శాకాహారులు | శాకములే ఆహారంగా కలవారు | బహువ్రీహి సమాసం |
| 36 | కందభోజులు | కందలే భోజనంగా కలవారు | బహువ్రీహి సమాసం |
| 37 | కమలానన | కమలము వంటి ఆననము కలది | బహువ్రీహి సమాసం |
| 38 | ఛాత్ర సహితము | ఛాత్రులతో సహితము | తృతీయా తత్పురుష సమాసం |
| 39 | భుక్తిశాల | భుక్తి కొఱకయిన శాల | చతుర్థీ తత్పురుష సమాసం |
| 40 | దశకంఠుడు | దశ కంఠములు గలవాడు | బహువ్రీహి సమాసం |
| 41 | పీతాంబరుడు | పీతమైన అంబరము గలవాడు | బహువ్రీహి సమాసం |
| 42 | అరవిందానన | అరవిందము వంటి ఆననము గలది | బహువ్రీహి సమాసం |
| 43 | మృగనేత్ర | మృగము వంటి నేత్రాలు కలది | బహువ్రీహి సమాసం |
| 44 | చంచలాక్షి | చంచలములయిన అక్షులు కలది | బహువ్రీహి సమాసం |
| 45 | నీరజభవుడు | పద్మమునందు పుట్టినవాడు | సప్తమీ తత్పురుష సమాసం |
| 46 | నగరారణ్యము | నగరము అనే అరణ్యము | రూపక సమాసం |
| 47 | నాలుగురోడ్లు | నాలుగు సంఖ్య కల రోడ్లు | ద్విగు సమాసం |
| 48 | సమాంతర రేఖలు | సమాంతరములయిన రేఖలు | విశేషణ పూర్వపద కర్మధారయం |
| 49 | భండన భీముడు | భండనమునందు భీముడు | సప్తమీ తత్పురుష సమాసం |
| 50 | కరుణాపయోనిధి | కరుణకు పయోనిధి | షష్ఠీ తత్పురుష సమాసం |
| 51 | వర్షాశనము | వర్షము కొఱకైన అశనము | చతుర్థీ తత్పురుష సమాసం |
| 52 | సంక్షేమ పథకాలు | సంక్షేమం కొఱకు పథకాలు | చతుర్థీ తత్పురుష సమాసం |
| 53 | బృహత్కార్యం | బృహత్తు అయిన కార్యం | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 54 | శక్తియుక్తులు | శక్తియు, యుక్తియు | ద్వంద్వ సమాసం |
| 55 | గరళకంఠుడు | గరళము కంఠమున గలవాడు | బహువ్రీహి సమాసం |
| 56 | నీలవేణి | నీలమైన వేణి కలది | బహువ్రీహి సమాసం |
| 57 | గోలకొండ పట్టణం | గోలకొండ అనే పేరుగల పట్టణం | సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం |
| 58 | దయాంత రంగుడు | దయతో కూడిన అంతరంగం కలవాడు | బహువ్రీహి సమాసం |
| 59 | పుష్పగుచ్ఛం | పుష్పముల యొక్క గుచ్ఛం | షష్ఠీ తత్పురుష సమాసం |
| 60 | అందచందములు | అందమును, చందమును | ద్వంద్వ సమాసం |

## అలంకారాలు

**అలంకారం :** చెప్పదలచిన విషయాన్ని అందంగా మలిచేది.

**అంత్యానుప్రాస అలంకారం:** ఒక అక్షరం లేదా రెండు , మూడు అక్షరాలు వాక్యం చివర మాటి మాటికి వస్తే దాన్ని అంత్యానుప్రాస అలంకారం అంటారు .

ఉదా : 1) భాగవతమున భక్తి – భారతమున యుక్తి – రామ కథయే రక్తి ఓ కూనలమ్మ
2) తలుపు గొళ్ళెం – హారతి పళ్ళెం – గుర్రపు కళ్ళెం
3) గుండెలో శూలమ్ము – గొంతులో శల్యమ్ము
4) తెలుగు జాతికి అభ్యుదయం – నవభారతికే నవోదయం
- భావి పౌరులం మనం మనం – భారత జనులకు జయం జయం
5) గొడ్ల దొక్కలు గుంజినా – వానపాములు ఎండినా
- గుడిసెకు విసరిపోతివా – నడుం చుట్టుకపోతివా
6) ఎప్పుడొస్తవు లేబర్తీ – పాలకూరి జాలర్తీ
7) బ్రతుక వచ్చుగాక ! – బహుబంధనములైన వచ్చుగాక
– లేమి వచ్చుగాక జీవధనములైన చెడుగాక ! – ఏడుగాక

**వృత్యానుప్రాస అలంకారం:** ఒకటి గాని అంతకంటే ఎక్కువ గాని హల్లులు పలుమార్లు వచ్చునట్లు చెబితే

ఉదా : 1) వారు పొమ్మను వారు, వీరు పోగాబెట్టువారు
2) కాకి కోకిల కాదు కదా.
3) బాబు జిలేబి పట్టుకొని డాబా పైకి ఎక్కాడు.
4) గట్టు మీది చెట్టు కింద కిట్టు రొట్టెను లొట్టలేస్తూ తింటున్నాడు.
5) లక్ష భక్ష్యాలు తినేవాడికి, ఒక భక్ష్యం లక్ష్యమా.
6) ఆమె కడవతో వడి వడి అడుగులతో గడపను దాటింది.
7) చిట పట చినుకులు టప టప మని పడుతున్న వేళ.
8) బలి బలి యని పొగిడే.

**చేకానుప్రాస అలంకారం:** అర్థ భేదం తో కూడిన హల్లుల జంట వెంట వెంటనే వస్తే చేకానుప్రాస అనబడుతుంది .

ఉదా : 1) అనాథ నాథ నంద నందన నీకు వందనం.
2) నీకు వంద వంద వందనాలు.
3)అరటి తొక్క తొక్కరాదు.
4)నిప్పులోపడితే కాలు కాలుతుంది.
5)తమ్మునికి చెప్పు చెప్పు తెగిపోకుండ నడువుమని.
6)నీటిలో పడిన తేలు తేలుతుందా ?

**లాటానుప్రాస అలంకారం :** అర్థంలో భేధం లేకపోయినా , తాత్పర్యంలో భేదం ఉండేటట్లు , ఒక పదం రెండు సార్లు ప్రయోగించబడితే లాటానుప్రాస అనబడుతుంది.

ఉదా : 1) కమలాక్షునకు అర్పించు కరములు కరములు.

2) హరి భజియించు చేయు హస్తములు హస్తములు.

3) దీనమానవులకు చేయు సేవ సేవ.

4) కమలాక్షునర్చించు కరములు కరములు.

**యమకం :** అచ్చులలో హల్లులలో మార్పు లేనట్టి అక్షరాల సమూహం అర్థ భేదంతో మళ్ళీ ప్రయోగించినట్లు అయితే యమకం అనబడుతుంది.

ఉదా : -1) పురము నందు అవంతి పురము

2) లేమా ! దనుజుల గెలువగ లేమా !

3)పాఱజూచిన పరసేన పాఱఁజూచు

**ముక్త పద గ్రస్తం :** విడిచి పెట్టబడ్డ పద భాగాలను వ్యవదానం లేకుండా వెంటనే ప్రయోగించి చెబితే ముక్త ప్రదగ్రస్తం .

ఉదా : 1) సుదతీ సూదన మదనా
మదనా గతురంగ పూర్ణ మణి మాయ సదనా
సదనా మయ గజ రాదనా

2) జనకుడుండేడి యనుష్ఠాన వేదిక జూచు
చూచి క్రమ్మర బోయి జూడవచ్చు

3) అది గదిగో మేడ
మేడ పక్కన నీడ
నీడలో ఉన్నది దూడ
దూడ వేసింది పేడ

4) సుదతీ నూతన మదనా
మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా
సదనామయ గజరదనా!
రదనాగేంద్ర నిభకీర్తి రస నరసింహా !

**ఉపమాలంకారం :** ఉపమేయానికి ఉపమానం తో చక్కని పోలిక వర్ణించబడిన యెడల ఉపమాన అలంకారం అనబడుతుంది .

ఉదా : 1) చేనేత కార్మికులు ఎలుకల్ల మాడి పోతున్నారు.

2) నీ కీర్తి హంష లాగ ఆకాశ గంగలో మునుగుతుంది.

3) సోముడు భీముడివలె బలవంతుడు.

4) కిశోర్ లేడి పిల్లలా పరుగుపెడుతున్నాడు.

5) ఆమె ముఖం చంద్రబింబంలాగ అందంగా ఉన్నది.

**రూపకాలంకారం :** ఉపమానానికి , ఉపమేయానికి భేదం లేనట్లు వర్ణించి చెబితే రూపకాలంకారం అంటారు.

ఉదా : 1) ఉపాధ్యాయుడు జ్ఞానజ్యోతులను ప్రకాశింపజేస్తాడు.

2) బతుకు ఆటలో గెలుపు ఓటములు సహజం.

3) వాన జాణ చినుకు పూలను చల్లింది.

4) నవ్వులనావలో తుళ్ళుతూ పయనిస్తాం.

5) నగరారణ్యహోరు నరుడి జీవనఘోష.

6) సంసార సాగరాన్ని తరించడం మిక్కిలి కష్టం.

7) మౌనికి తేనె పలుకులు అందరికి ఇష్టమే.

**ఉత్ప్రేక్ష అలంకారం :** ఉపమానానికి ఉన్న ధర్మాలు ఉపమేయంలో ఉండడం చేత , ఉపమేయాన్ని ఉపమానం గా ఊహించి చెబితే ఉత్ప్రేక్ష అలంకారం అంటారు.

ఉదా : 1) ఆ మేడలు ఆకాశాన్ని ముద్దడుతున్నాయా అన్నట్లు ఉన్నాయి.

2) ఈ వెన్నెల పాలవెల్లియో అన్నట్లుంది .

3 ) మండే ఎండ నిప్పు కోలిమా అన్నట్లు ఉంది.

4) ఈ తాడు పామా అన్నట్లు ఉంది.

**అతి శయోక్తి అలంకారం :** ఒక వస్తువు గురించి కాని సందర్భాన్ని గురించి కాని ఉన్నదాని కంటే ఎక్కువ చేసి చెబితే అతి శయోక్తి అంటారు.

ఉదా : 1) మా నగరం లోని మేడలు ఆకాశాన్ని అంటుతున్నాయి.

2 ) హిమాలయ శిఖరాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

3) మా పొలంలో బంగారం పండింది.

4) మా ఊరిలో సముద్రమంత చెరువు ఉంది.

**శ్లేషాలం కారం :** అనేకమైన అర్థాలు కల శబ్దాలను ఉపయోగించి చెబితే శ్లేష అనబడుతుంది

ఉదా : 1) రాజు కువలయానందకరుడు.

రాజు = ప్రభువు , చంద్రుడు    కువలయం = భూమి , కలువ పూలు

2) మిమ్ము మాధవుడు రక్షించుగాక!

3) నీవేల వచ్చెదవు ?

4) మానవ జీవనం సుకుమారం.

**స్వభావోక్తి అలంకారం :** జాతి గుణం క్రియాదులలో ఉన్నది ఉన్నట్లు చెప్పడం

ఉదా : 1)చెట్ల ఆకులు గాలికి కదులుతున్నాయి

2) జింకలు బిత్తరచూపులు చూస్తూ, చెవులు నిగిడ్చి చెంగుచెంగున గెంతుతున్నాయి.

3) శివాజీ ఎర్రబడిన కన్నులతో, అదిరిపడే పై పెదవితో, ఘనహుంకారంతో, కదలాడే కనుబొమ్మ ముడితో సోన్ దేవున్ని మందలించాడు.

4) ఆ లేళ్ళు బెదురుచూపులతో నిక్కపొడుచుకున్న చెవులతో భయభ్రాంత చిత్తములతో అటూ ఇటూ చూస్తున్నాయి.

# వాక్యము – నిర్మాణము – రకాలు

## సామాన్య – సంశ్లిష్ట – సంయుక్త వాక్యాలు

వాక్యాలు మూడు రకాలు : 1) సామాన్య వాక్యము 2) సంశ్లిష్ట వాక్యము 3) సంయుక్త వాక్యము .

**సామాన్య వాక్యము :** క్రియ ఉన్నా లేకున్నా ఒకే ఒక్క భావాన్ని ప్రకటించే వాక్యాలను సామాన్య వాక్యాలు అంటారు.

ఉదా : (i) సీత బజారుకు వెళ్ళింది . (ii) పాము కాటేసింది (iii) మురళి మంచి బాలుడు

**సంశ్లిష్ట వాక్యము:** ఒక సమాపక క్రియ , ఒకటి గాని అంతకన్నా ఎక్కువ గాని అసామాపక క్రియలు ఉంటే ఆ వాక్యాన్ని సంశ్లిష్ట వాక్యము అంటారు.

ఉదా :- (i) రాము అన్నము తిని , పడుకున్నాడు (ii) సీత బజారుకు వెళ్లి , సరుకులు కొన్నది

**సంయుక్త వాక్యము:** సమ ప్రాధాన్యంకల వాక్యాలను కలపడం వల్ల ఏర్పడే వాక్యాంను సంయుక్త వాక్యము అంటారు.

ఉదా :- (i) అతడు నటుడు, రచయిత (ii) రాము మరియు సీత హైదరాబాద్ వెళ్లారు

### కింది వాక్యాలను సంక్లిష్ట వాక్యాలుగా మార్చండి.

1) అంబటిపూడి వెంకటరత్నం కావ్యం రాశాడు. అంబటిపూడి వెంకటరత్నం అచ్చు వేయించాడు.

జ. అంబటిపూడి వెంకటరత్నం కావ్యం రాసి, అచ్చు వేయించాడు. (సంక్లిష్ట వాక్యం)

2) గడియారం రామకృష్ణ శర్మ మంచి పాండిత్యం సంపాదించాడు. గడియారం రామకృష్ణశర్మ అనేక సన్మానాలు పొందాడు.

జ. గడియారం రామకృష్ణ శర్మ మంచి పాండిత్యం సంపాదించి, అనేక సన్మానాలు పొందాడు. (సంక్లిష్ట వాక్యం)

3) కప్పగంతుల లక్ష్మణశాస్త్రి కర్ణముండరి నాటకాన్ని అనువదించాడు. కర్ణసుందరి నాటకాన్ని ప్రచురించాడు.

జ. కప్పగంతుల లక్ష్మణశాస్త్రి కర్ణసుందరి నాటకాన్ని అనువదించి, ప్రచురించాడు. (సంక్లిష్ట వాక్యం)

- ### కింది సామాన్య వాక్యాలను, సంక్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.

1) ఎ) పూనాలోని ఫెర్గూసన్ కాలేజీలో చేరాడు.

బి) పర్షియన్ భాషను చదివాడు.

సి) ఆ కళాశాల నుంచి పట్టుభద్రుడయ్యాడు.

జవాబు: పూనాలోని ఫెర్గూసన్ కాలేజీలో చేరి, పర్షియన్ భాష చదివి, ఆ కళాశాల నుంచి పట్టుభద్రుడయ్యాడు. (సంశ్లిష్ట వాక్యం)

2) ఎ) బూర్గుల హైదరాబాద్ రాష్ట్రంలో దున్నేవానికి భూమి హక్కునిచ్చే కౌలుదారీ చట్టాన్ని తయారుచేశాడు.

బి) బూర్గుల సామ్యవాద వ్యవస్థకు పునాది వేశాడు.

సి) బూర్గుల అజరామర కీర్తి పొందాడు.

జవాబు: బూర్గుల హైదరాబాద్ రాష్ట్రంలో దున్నేవానికి భూమి హక్కునిచ్చే కౌలుదారీ చట్టాన్ని తయారుచేసి, సామ్యవాద వ్యవస్థకు పునాదివేసి, అజరామర కీర్తి పొందాడు.(సంశ్లిష్ట వాక్యం)

- **కింది సామాన్య వాక్యాలను, సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1) వేలాది యువకులు ఉద్యమంలో పాల్గొన్నారు. వేలాది యువకులు కారాగారాలకు వెళ్ళారు. (సామాన్య వాక్యాలు)

జవాబు: వేలాది యువకులు ఉద్యమంలో పాల్గొన్నారు మరియు కరాగారాలకు వెళ్ళారు.(సంయుక్త వాక్యం)

2) గాంధీ విధానాలను ఆచరించాలి. గాంధీ విధానాల ద్వారా మంచిని సాధించాలి (సామాన్య వాక్యాలు)

జవాబు: గాంధీ విధానాలను ఆచరించి, మంచిని సాధించాలి. (సంయుక్త వాక్యం)

- **కింది వాక్యాలను సామాన్య వాక్యాలుగా మార్చండి.**

1) తిరుమల రామచంద్రగారు సంస్కృతాంధ్ర భాషల్లో పండితుడు. (సంయుక్త వాక్యం)

జవాబు: తిరుమల రామచంద్రగారు సంస్కృత భాషలో పండితుడు. తిరుమల రామచంద్రగారు ఆంధ్రభాషలో పండితుడు (సామాన్య వాక్యాలు)

2) నేనొకప్పుడు పుస్తకాలు, వ్యాసాలు గ్రాంథిక భాషలో రాసేవాడిని.(సంయుక్త వాక్యాలు)

జవాబు: నేనొకప్పుడు పుస్తకాలు గ్రాంథిక భాషలో రాసేవాడిని. నేనొకప్పుడు వ్యాసాలు గ్రాంథిక భాషలో రాసేవాడిని (సామాన్య వాక్యాలు)

3) ఇంట్లో మాట్లాడే భాష, బడిలో చదివే భాష వేరు వేరు (సంయుక్త వాక్యాలు)

జవాబు: ఇంట్లో మాట్లాడే భాష వేరు. బడిలో చదివే భాష వేరు (సామాన్య వాక్యాలు)

- **కింది వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చండి.**

1) తెలుగువాళ్ళ పలుకుబడి, నుడికారాలు పల్లెప్రజల భాషలో దొరకుతాయి. వాటిని మనం భద్రపరచుకోవడం లేదు. (సామాన్య వాక్యాలు)

జవాబు: తెలుగువాళ్ళ పలుకుబడి, నుడికారాలు పల్లెప్రజల భాషల్లో దొరకుతాయి కాని వాటిని మనం భద్రపరచుకోవడం లేదు.(సంయుక్త వాక్యం)

2) నల్గొండ జిల్లాలో ఎందరో కవులు ఉన్నారు. నల్గొండ జిల్లాలో కథకులూ ఉన్నారు. నల్గొండ జిల్లాలో పత్రికా విలేకరులు ఉన్నారు. (సామాన్య వాక్యాలు)

జవాబు: నల్గొండ జిల్లాలో ఎందరో కవులు, కథకులూ, పత్రికా విలేకరులు ఉన్నారు. (సంయుక్త వాక్యం)

3) నమాజు చదవడానికి ఎందరో వస్తుంటారు. నమాజు చదివి ఎందరో పోతుంటారు. (సామాన్య వాక్యాలు)

జవాబు: నమాజు చదవడానికి ఎందరో వస్తుంటారు, పోతుంటారు.

## కర్తరి – కర్మణి వాక్యాలు

**కర్తరి వాక్యము :** ఒక వాక్యంలో కర్తకు ప్రాధాన్యం ఇచ్చి , కర్మకు ద్వితీయ విభక్తి (నిన్ , నున్ , లన్ , కూర్చి , గురించి) చేరితే ఆ వాక్యాని కర్తరి వాక్యం అంటారు.

ఉదా : వాల్మీకి రామాయాణాన్ని రచించాడు

**కర్మణి వాక్యము :** ఒక వాక్యంలో క్రియకు ధాతువు చేరి,కర్మకు తృతీయవిభక్తి ( చేతన్ , చేన్ , తోన్ , తోడన్ ) చేరితే ఆ వాక్యాని కర్తరి వాక్యం అంటారు.

ఉదా : వాల్మీకి చేత రామాయణం రచించబడింది

| కర్తరి వాక్యము | కర్మణి వాక్యము |
|---|---|
| ప్రజలు శాంతిని కోరుతున్నారు | ప్రజలచే శాంతి కోరబడుతుంది |
| మేం పెద్దలను గౌరవిస్తాము | మాచే పెద్దలు గౌరవించ బడతారు |
| రాజు రైలును నడిపాడు | రైలు రాజు చే నడపబడింది |
| భీముడు కొండలను పిండి చేసాడు | కొండలు భీముని చే పిండి చేయబడెను |
| నా మీద రాళ్ళు విసురుతారు | నా మీద రాళ్ళు విసరబడతాయి |

1. కర్తరి వాక్యం: పాకిస్తాన్ ఏర్పడిన నాటి పరిస్థితుల గురించి భీష్మ సహాని “తమస్” నవలలో చిత్రించాడు.
   కర్మణి వాక్యం:పాకిస్తాన్ ఏర్పడిన నాటి పరిస్థితుల గురించి భీష్మ సహాని చేత తమస్ నవలలో చిత్రించబడింది.
2. కర్తరి వాక్యం: హైదరాబాద్ రాష్ట్ర చరిత్రను ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మూలకు నెట్టివేశారు.
   కర్మణి వాక్యం: హైదరాబాద్ రాష్ట్ర చరిత్ర ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మూలకు నెట్టివేయబడింది.
3. కర్తరి వాక్యం: నెల్లూరి కేశవస్వామిని భారతదేశం గర్వించ దగిన గొప్ప కథకుల్లో ఒకడిగా కీర్తించారు.
   కర్మణి వాక్యం: నెల్లూరి కేశవస్వామి భారతదేశం గర్వించదగిన గొప్ప కథకుల్లో ఒకడిగా కీర్తించబడ్డారు.
4. కర్తరి వాక్యం : లింగయ్య నాయకునికి ఉసిరికాయ ఇచ్చాడు.
   కర్మణి వాక్యం: లింగయ్యచే నాయకునికి ఉసిరికాయ ఇవ్వబడింది.
5. కర్తరి వాక్యం: బాలు ఇసుకతో ఇల్లు కట్టాడు.
   కర్మణి వాక్యం బాలుచే ఇసుకతో ఇల్లు కట్టబడింది.
6. కర్తరి వాక్యం: అక్క ఇంటి ముందు ముగ్గు వేసింది.
   కర్మణి వాక్యం అక్కడే ఇంటి ముందు ముగ్గు వేయబడింది.
7. కర్మణి వాక్యం : గ్రామీణ యువకులచే నాయకులు ఎదుర్కొనిపోబడ్డారు.
   కర్తరి వాక్యం: గ్రామీణ యువకులు, నాయకులను ఎదుర్కొనిపోయారు.
8. కర్మణి వాక్యం :కాయలన్నీ అతని ముందర పోయబడ్డాయి.
   కర్తరి వాక్యం: కాయలనన్నీ అతని ముందర పోశారు.

9. కర్మణి వాక్యం: బాలురచే సెలవు తీసుకోబడింది.
   కర్తరి వాక్యం: .బాలురు సెలవును తీసుకున్నారు.
10. కర్తరి వాక్యం: ఆయన ప్రశ్నలను, సందేహాలను 'కోరస్'లో వర్ణిస్తాడు.
   కర్మణి వాక్యం: ఆయనచే ప్రశ్నలు, సందేహాలు, కోరస్లో వర్ణించబడతాయి.
11. కర్తరి వాక్యం: నా మీద రాళ్ళు విసురుతారు.
   కర్మణి వాక్యం: నా మీద రాళ్ళు విసరబడతాయి.
12. కర్తరి వాక్యం: రచయిత్రులు ఎన్నో వివరాలు సేకరించారు.
   కర్మణి వాక్యం: రచయిత్రులచే ఎన్నో వివరాలు సేకరింపబడ్డాయి
13. కర్మణి వాక్యం : ఆమె ఇంటర్వ్యూను రికార్డు చేయబడింది.
   కర్తరి వాక్యం: ఆమె ఇంటర్వ్యూను రికార్డు చేశారు.
14. కర్తరి వాక్యం: కొంతమంది స్త్రీలతో జరిపిన ఇంటర్వ్యూలు యథాతథంగా ప్రచురించారు.
   కర్మణి వాక్యం: కొంతమంది స్త్రీలతో జరిపిన ఇంటర్వ్యూలు, యథాతథంగా ప్రచురింపబడ్డాయి.
15. కర్మణి వాక్యం: వాళ్ళ భాష మార్పు చేయబడలేదు.
   కర్తరి వాక్యం: వాళ్ళ భాషను, మార్పు చేయలేదు.
16. కర్తరి వాక్యం: ప్రతివాళ్ళూ భోజనాలు పెట్టి, మల్ల రమ్మని పంపించారు.
   కర్మణి వాక్యం: ప్రతివారిచే భోజనాలు పెట్టబడి, మల్ల రమ్మని పంపించబడ్డారు.
17. కర్తరి వాక్యం: దాదాపు నలబై ఇంటర్వ్యూలు చేశాం.
   కర్మణి వాక్యం: దాదాపు నలబై ఇంటర్వ్యూలు చేయబడ్డాయి.
18. కర్మణి వాక్యం: ఊళ్ళో సమావేశం ఏర్పాటు చేయబడింది.
   కర్తరి వాక్యం: ఊళ్ళో సమావేశాన్ని ఏర్పాటు చేశాం.
19. కర్మణి వాక్యం: గోడల మీద అందమైన చిత్రాలు గీయబడ్డాయి.
   కర్తరి వాక్యం: . గోడల మీద అందమైన చిత్రాలు గీశారు.
20. కర్మణి వాక్యం: దేహం పంచభూతాలచే నిర్మించబడింది.
   కర్తరి వాక్యం: దేహాన్ని పంచభూతాలు నిర్మించాయి.
21. కర్తరి వాక్యం మేం పెద్దలను గౌరవిస్తాం.
   కర్మణి వాక్యం: మాచే పెద్దలు గౌరవింపబడతారు.
22. కర్తరి వాక్యం: పాకిస్తాన్ ఏర్పడిన నాటి పరిస్థితుల గురించి భీష్మసహాని 'తమస్' నవలలో చిత్రించాడు.
   కర్మణి వాక్యం: పాకిస్తాన్ ఏర్పడిన నాటి పరిస్థితులు, భీష్మసహానిచే 'తమస్' నవలలో చిత్రింపబడ్డాయి.
23. కర్తరి వాక్యం: హైదరాబాద్ రాష్ట్ర చరిత్రను ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మూలకు నెట్టివేశారు.
   కర్మణి వాక్యం: హైదరాబాద్ రాష్ట్ర చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మూలకు నెట్టివేయబడింది.
24. కర్తరి వాక్యం: నెల్లూరి కేశవస్వామిని భారతదేశం గర్వింపదగిన గొప్ప కథకులలో ఒకడిగా కీర్తించారు.
   కర్మణి వాక్యం: నెల్లూరి కేశవస్వామి, భారతదేశం గర్వించదగ్గ గొప్ప కథకులలో ఒకడిగా కీర్తింపబడ్డాడు.

## ప్రత్యక్ష –పరోక్ష కథనాలు

**ప్రతక్ష కథనం :** ఒకరు చెప్పిన విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం. ఒకరు చెప్పిన విషయం " " చిహ్నాల మధ్య ఉండును.

ఉదా:- (i) " నేను రస జీవిని " అని చాసో అన్నాడు

(ii) అంబేత్కర్ " నేను ఎవరిని యాచించను " అని అన్నాడు

**పరోక్ష కథనం :** ఒకరు చెప్పిన విషయాన్ని మన మాటల్లో చెప్పడం . ఇందులో " " చిహ్నాలు ఉండవు .

ఉదా:- (i) తాను రస జీవినని చాసో అన్నాడు

(ii) అబ్మేత్కర్ తాను ఎవరినీ యాచించనని అన్నాడు

**గమనిక :** ప్రత్యక్ష కథనం నుండి పరోక్షం లోకి మార్చునప్పుడు జరుగు మార్పులు :

### తెలుగు వ్యాకరణం - ప్రత్యక్షం మరియు పరోక్షం

| ప్రత్యక్షం | పరోక్షం |
|---|---|
| నేను | తాను |
| ఆయన | అతను, వాడు |
| అది | ఇది |
| నాకు | తనకు |
| నా | తన |
| నన్ను | తనను |
| మేము | తాము |
| మాకు | తమకు |
| ఇది | అది |

1. ప్రత్యక్షం: హైదరాబాదు రాజ్యం ఇండియన్ యూనియన్లో విలీనమైంది" అని సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రకటించాడు.

   పరోక్షం: హైదరాబాదు రాజ్యం ఇండియన్ యూనియన్లో విలీనమైందని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రకటించాడు.

2. ప్రత్యక్షం: "తెలుగు కథాసాహిత్యంలో రమణీయమైన పోకడలు కల్పించిన ప్రసిద్ధ కథకుల్లో ఒకరు నెల్లూరి కేశవ స్వామి" అని గూడూరి సీతారాం అన్నాడు.

   పరోక్షం : తెలుగు కథాసాహిత్యంలో రమణీయమైన పోకడలు కల్పించిన ప్రసిద్ధ కథకుల్లో ఒకరు నెల్లూరి కేశవస్వామియని గూడూరి సీతారాం అన్నాడు.

3. ప్రత్యక్షం: "చార్మినార్ అనే పేరును బట్టే ఈ కథల విశిష్టత వ్యక్తమవుతుంది" అని డి. రామలింగం పేర్కొన్నాడు.

   పరోక్షం : చార్మినార్ అనే పేరును బట్టే ఈ కథల విశిష్టత వ్యక్తమవుతుందని డి. రామలింగం పేర్కొన్నాడు.

4. పరోక్ష : తన జాతి జనులను ఏకతాటి పై నడుప గలనని ఆయన అన్నారు.
   ప్రత్యక్ష : "నా జాతి జనులను ఏకతాటిపై నడుప గలను" అని ఆయన అన్నారు.
5. పరోక్ష : ఆది హిందువులు సొంతకాళ్ళ మీద నిలబడాలంటే చదువు ఒక్కటే మార్గమని భాగ్యరెడ్డి వర్మ అన్నారు.
   ప్రత్యక్ష : "ఆదిహిందువులు సొంతకాళ్ళ మీద నిలబడాలంటే చదువు ఒక్కటే మార్గము" అని భాగ్యరెడ్డి వర్మ అన్నారు.
6. ప్రత్యక్ష కథనం: "నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను" అన్నాడు శ్రీనివాస్.
   పరోక్ష కథనం : తాను తన దేశాన్ని ప్రేమిస్తున్నానని శ్రీనివాస్ అన్నాడు.
7. ప్రత్యక్ష కథనం: రాజకీయ పార్టీలవారు "జనానికి తక్షణం కావాల్సింది కడుపునిండా తిండి, కంటినిండా నిద్ర" అని ఎన్నికల ప్రణాళికల్లో ప్రకటించారు.
   పరోక్ష కథనం :రాజకీయ పార్టీలవారు జనానికి తక్షణం కావల్సింది కడుపునిండా తిండి అని, కంటినిండా నిద్ర అని తమ ఎన్నికల ప్రణాళికల్లో ప్రకటించారు.
8. ప్రత్యక్ష కథనం: : "సుదీర్ఘకాలంలో అణచివేయబడిన జాతి ఆత్మ తన గొంతు వినిపిస్తుంది" అని నెహ్రూ అన్నాడు.
   పరోక్ష కథనం : సుదీర్ఘకాలంలో అణచివేయబడిన జాతి ఆత్మ తన గొంతు వినిపిస్తుందని నెహ్రూ అన్నాడు.
9. ప్రత్యక్ష కథనం : "పరిపాలనా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం ముఖ్యం" అని ముఖ్యమంత్రి ప్రకటించాడు.
   పరోక్ష కథనం : పరిపాలనా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం అవసరమని ముఖ్యమంత్రి ప్రకటించాడు.
10. ప్రత్యక్ష కథనం : "సమాజాన్ని సంక్షేమ పథకాల రూపంలో అదుకోవడం తప్పనిసరి" అని మేధావులు నిర్ణయించారు.
    పరోక్ష కథనం : సమాజాన్ని సంక్షేమ పథకాల రూపంలో ఆదుకోవడం తప్పనిసరని మేధావులు నిర్ణయించారు.
11. ప్రత్యక్ష కథనం : "తెలుగులోనే రాయండి. తెలుగే మాట్లాడండి" అని టి.వి ఛానల్లో ప్రసారం చేశారు.
    పరోక్ష కథనం : తెలుగులోనే రాయండని, తెలుగే మాట్లాడండని టి.వి ఛానల్లో ప్రసారం చేశారు.
12. ప్రత్యక్ష కథనం: " తమ్ముడు నేను రాను " అని అక్క అన్నది..
    పరోక్ష కథనం: తాను రానని అక్క తమ్ముడితో అన్నది
13. ప్రత్యక్ష కథనం: " నేను అన్నం తిన్నాను' అని రాధ చెప్పింది.
    పరోక్ష కథనం:రాధ తాను అన్నం తిన్నానని చెప్పింది.
14. ప్రత్యక్ష కథనం: " మేము పాఠం చదువుతున్నాము" అని విద్యార్థులు అన్నారు.
    పరోక్ష కథనం:తాము పాఠం చదువుతున్నామని విద్యార్థులు అన్నారు.
15. ప్రత్యక్ష కథనం: "నా పుస్తకం పోయింది' అని వేద అన్నది.
    పరోక్ష కథనం:తన పుస్తకం పోయిందని వేద అన్నది
16. ప్రత్యక్ష కథనం: " నన్ను మా నాన్న మందలించారు అని రవి అన్నాడు
    పరోక్ష కథనం:తనను తన నాన్న మందలించారని రవి అన్నాడు.

## ఛందస్సు

- పద్య లక్షణాన్ని తెలిపే శాస్త్రాన్ని చందస్సాస్త్రం అంటారు.
- పద్య పాదాలు గణాల కూర్పుతో ఏర్పడుతాయి. ఆ గణాలు గురువు లఘువులతో ఏర్పడుతాయి.
- ఒక మాత్ర కాలంలో ఉచ్చరించబడేది లఘువు (I )
- రెండు మాత్రల కాలంలో ఉచ్చరించబడేది గురువు ( U )


యతి : పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని 'యతి' అంటారు.

ప్రాస: పద్యపాదంలోని రెండవ అక్షరాన్ని 'ప్రాస' అంటారు.

✓ పద్యానికి సౌందర్యాన్ని చేకూర్చేవి యతి, ప్రాసలు

✓ నియమం చెప్పినచోట 'యతి', 'ప్రాస'లు ప్రయోగించడం వల్ల చదవడానికీ, వినడానికీ, జ్ఞాపకం పెట్టుకోడానికీ సౌకర్యం కలుగుతుంది.

యతిమైత్రి: పద్యపాదం యొక్క మొదటి అక్షరంతో, ఆ పద్యంలో నిర్ణయింపబడిన స్థానమందలి అక్షరం మైత్రి కలిగి ఉండడాన్ని యతిమైత్రి అంటారు. యతిమైత్రి యతిస్థానంలోని హల్లుకే కాక, అచ్చుతో కూడా మైత్రి ఉండాలి.




| గణాల స్వరూపం | |
|---|---|
| య గణం - I U U | జ గణం - I U I |
| మ గణం - U U U | భ గణం - U I I |
| త గణం - U U I | న గణం - I I I |
| ర గణం - U I U | స గణం - I I U |

| పద్యం పేరు | గణాలు | యతి స్థానం | అక్షరాల సంఖ్య |
|---|---|---|---|
| ఉత్పల మాల | భ, ర, న,భ, భ, ర, వ | 10 | 20 |
| చంపక మాల | న, జ, భ, జ, జ, జ ర | 11 | 21 |
| శార్దూలం | మ, స, జ స, త, త, గ | 13 | 19 |
| మత్తేభం | స, భ, ర, న, మ,య, వ | 14 | 20 |

**ఉత్పలమాల పద్య లక్షణాలు:**

1) ఇది వృత్తపద్యం.
2) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
3) ప్రతి పాదంలోనూ భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలుంటాయి.
4) ప్రాస నియమం ఉంటుంది. ప్రాసయతి లేదు.
5) ప్రతి పాదంలోనూ 20 అక్షరాలుంటాయి.
6) యతిస్థానం - 10వ అక్షరం.

**చంపకమాల పద్య లక్షణాలు :**

1) ఇది వృత్తపద్యం.
2) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
3) ప్రతి పాదంలో 'న, జ, భ, జ, జ, జ, ర' అనే గణాలుంటాయి.
4) ప్రాస నియమం ఉంటుంది. ప్రాసయతి లేదు.
5) ప్రతి పాదంలో 11వ అక్షరం యతిస్థానం (ఈ పాదంలో అ - అ).
6) ప్రతి పాదంలోనూ 21 అక్షరాలుంటాయి.

**శార్దూల పద్య లక్షణాలు :**

1) ఇది వృత్తపద్యం.
2) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
3) ప్రతి పాదంలోనూ 'మ, స, జ, స, త, త, గ' అనే గణాలుంటాయి.
4) ప్రాస నియమం ఉంటుంది. ప్రాసయతి లేదు.
5) ప్రతి పాదంలో 13వ అక్షరం యతిస్థానం (ఈ పాదంలో ఆ - అ).
6) ప్రతి పాదంలోనూ 19 అక్షరాలుంటాయి.

### మత్తేభ పద్య లక్షణాలు :

1) ఇది వృత్తపద్యం.
2) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
3) ప్రతి పాదంలోనూ 'స, భ, ర, న, మ, య, వ' అనే గణాలుంటాయి.
4) ప్రాస నియమం ఉంటుంది. ప్రాసయతి చల్లదు.
5) ప్రతి పాదంలో 14వ అక్షరం యతిస్థానం (ఈ పాదంలో తి యతి).
6) ప్రతి పాదంలోనూ 20 అక్షరాలుంటాయి.

### తేటగీతి పద్య లక్షణాలు:

1) ఇది 'ఉపజాతి' పద్యం.
2) ఈ పద్యానికి నాలుగు పాదాలుంటాయి.
3) ప్రతి పాదానికి ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు వరుసగా ఉంటాయి.
4 ) నాలుగో గణం మొదటి అక్షరం యతి స్థానం.
5) ప్రాస యతి చెల్లుతుంది.
6) ప్రాస నియమం లేదు.

### ఆటవెలది పద్య లక్షణాలు:

1) ఇది 'ఉపజాతి' పద్యం.
2) ఈ పద్యానికి నాలుగు పాదాలు ఉంటాయి.
3) 1, 3 పాదాల్లో వరుసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాల చొప్పున ఉంటాయి.
4) 2, 4 పాదాల్లో ఐదూ సూర్య గణాలే ఉంటాయి.
5) ప్రతి పాదంలోనూ నాల్గవ గణంలోని మొదటి అక్షరం యతి. యతిలేనిచోట ప్రాసయతి చెల్లుతుంది.
6) ప్రాస నియమం లేదు.

### సీసము పద్య లక్షణాలు :

1) సీస పద్యంలో నాల్గు పెద్ద పాదాలు ఉంటాయి. ఈ పెద్ద పాదం రెండు భాగాలుగా ఉంటుంది. ప్రతి భాగంలోనూ నాలుగేసి గణాల చొప్పున, ఒక్కొక్క పెద్ద పాదంలో ఎనిమిది గణాలు ఉంటాయి. ఈ 8 గణాల్లో మొదట ఆరు ఇంద్ర గణాలు, చివర రెండు సూర్య గణాలు ఉంటాయి.
2) సీస పద్యపాదంలోని రెండు భాగాల్లోనూ, ప్రతి భాగంలోనూ మూడవ గణం మొదటి అక్షరంతో యతిమైత్రి ఉండాలి. యతిలేని చోట ప్రాసయతి ఉండవచ్చు.
3) సీస పద్యంలో నాల్గు పెద్ద పాదాల తరువాత ఒక తేటగీతి గాని, ఆటవెలది గాని చేర్చాలి.

## ద్విపద పద్య లక్షణాలు :

1) 'ద్విపద' పద్యంలో రెండు పాదాలు ఉంటాయి
2) ప్రతి పాదంలోనూ వరుసగా మూడు ఇంద్ర గణాలు, ఒక సూర్య గణం ఉంటాయి.
3) మూడవ గణం మొదటి అక్షరంతో యతి.
4) ప్రాసయతి చెల్లుతుంది.
5) ప్రాస నియమం పాటింపబడుతుంది.

## కందం పద్య లక్షణాలు :

1) ఈ 'కందం' పద్యములో గగ, భ, జ, స, నల అనే గణాలు ఉంటాయి.
2) మొదటి పాదం 'లఘువు'తో మొదలయితే అన్ని పాదాల్లోనూ మొదటి అక్షరం లఘువుగానే ఉండాలి. పాదము 'గురువు'తో మొదలయితే, అన్ని పాదాల్లోనూ మొదటి అక్షరం గురువుగానే ఉండాలి.
3) రెండవ, నాల్గవ పాదాల్లోని చివరి అక్షరం గురువుగా ఉండాలి.
4) 1, 2 పాదాలలో (3 + 5) 8 గణాలు; 3, 4 పాదాల్లో (3 + 5) = 8 గణాలు ఉంటాయి.
5) 1, 2 పాదాలు, 3, 4 పాదాలు కలిసిన మొత్తం 8 గణాల్లో, 6వ గణం "నలము" గాని 'జగణం' కాని ఉండాలి.
6) బేసి గణం జగణం ఉండరాదు.
7) ప్రాస నియమం ఉండాలి. ప్రాసయతి లేదు.